RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA.
సంపుటి: 16 సంచిక : 60 గురువారం 18. 6. 2026 ఎడిటర్: జేరిపోతుల సంపత్ వెల: 2.00

విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

## ముఖ్యమంత్రి తెలంగాణ ఇజ్జత్ తీయటమే పనిగా పెట్టుకున్నాడు



- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత
- బాయిబాటలో భాగంగా గోదావరిఖని 11 ఇంక్లైన్ కార్మికులతో గేట్ మీటింగ్
- బొగ్గు బ్లాకులు కేటాయించాలని, ముఖ్యమంత్రి అప్పులు పుడుతలేవంటాడు,
- మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫోన్ ఎత్తుత లేదని పడటం సిగ్గుచేటు ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇంత బేలగా మాట్లాడడమేంటి




## పీఎం కిసాన్ నిధులు విడుదల తేదీ ఖరారు

- రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు
- పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో నిధులు విడుదల చేయనున్న మోడీ
- 23వ విడత కింద ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు చొప్పున జమ

## నేడు మంత్రుల అనధికారిక కేబినెట్ భేటీ..

- రైతు భరోసా, విత్తనాల పంపిణీపై కీలక చర్చ!
- సచివాలయం వేదికగా మంత్రుల అనధికారిక కేబినెట్ భేటీ
- ప్రస్తుత సీజన్‌లో భూసారాన్ని కాపాడేందుకు పంటల మార్పిడి విధానం,
- రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాల ఎంపికపై చర్చ



# ప్రభుత్వ బడుల్లో చదవడం నామోషీ అనే ఆలోచన పోవాలి

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- డిసెంబర్ 9న స్కిల్ యూనివర్సిటీ ప్రారంభిస్తాం:
- విద్యాశాఖను ప్రక్షాళన చేసి విధ్వంసమైన విద్యావ్యవస్థను వికాసం వైపు నడిపిస్తాం
- క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించాలనే సంకల్పంతో ఉన్నాం
- రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో రూ.15 కోట్లతో అత్యాధునిక వసతులతో నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్
- ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్





హైదరాబాద్ తెలంగాణ వాణి)

రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్ఫూర్తినిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్స్, లైబ్రరీ, ల్యాబ్స్, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఆహ్లాదకరంగా ఏర్పాటు చేసిన మైదానంలో సరదాగా విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు."రాష్ట్ర బడ్జెట్‌లో దాదాపు రూ.27 వేల కోట్లు విద్యాశాఖపైనే ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ ఏర్పాటు చేశాం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రుల్లో అపోహలు ఉన్నాయి

# నా ఎత్తుతో నీకేం పని?..

- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై హరీశ్ రావు ఫైర్
- మిషన్ మోడ్' కాదు 'కమీషన్ మోడ్

రేవంత్ రెడ్డి స్కూల్ పిల్లల ముందు అడ్డగోలుగా మాట్లాడారని నా ఎత్తు గురించి ఆ పిల్లలకు ఎందుకు రేవంత్ రెడ్డి?.. అని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. ఇవాళ ఆరుట్ల స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందిస్తూ.. హరీశ్ రావు తాటిచెట్టు లెక్క పెరిగాడని అక్కడ పిల్లల ముందు చెప్పున్నాడన్నారు. ప్రజా సమస్యలపై నిలదీస్తే నా ఎత్తు గురించి చిల్లర మాటలు చేస్తావా రేవంత్ రెడ్డీ? నా ఎత్తుతో నీకేం పని? నువ్వు ఎగ్గొట్టిన పథకాలపై, చేస్తున్న స్కాములపై ప్రజల పక్షాన నిన్ను ప్రశ్నిస్తూనే ఉంటామని నీ మెడలు వంచి తీరుతామన్నారు. రైతుబంధు, రైతుభీమా, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వమంటే నా ఎత్తు గురించి మాట్లాడుతున్నారంటూ దుయ్యబట్టారు. నన్ను ఎన్ని మాటలు అన్నా కూడా సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించడం మానబోనన్నారు. మీ స్కామ్ లు బయట పెడుతూనే ఉంటానన్నారు.



## తర్వాత వాట్సప్‌నూ బ్యాన్ చేస్తారా?

### కేంద్రం తీరుపై రాహుల్ ఫైర్

- ప్రముఖ మెసేజింగ్ యాప్ 'టెలిగ్రామ్'పై కేంద్రం నిషేధం
- కేంద్రం చర్య దొంగను పట్టుకోవడానికి బదులుగా.. బాధితుడి ఇంటి తలుపునకు తాళం వేయడంలా ఉందంటూ ఎద్దేవా



హైదరాబాద్ తెలంగాణ వాణి)

నీట్ పునఃపరీక్ష నేపథ్యంలో ప్రముఖ మెసేజింగ్ యాప్ 'టెలిగ్రామ్'పై కేంద్రం నిషేధం విధించడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు. కేంద్రం చర్య దొంగను పట్టుకోవడానికి బదులుగా.. బాధితుడి ఇంటి తలుపునకు తాళం వేయడంలా ఉందంటూ ఎద్దేవా చేశారు. నోట్స్, టెస్ట్ సిరీస్‌లు, చర్చలు, ప్రిపరేషన్ కోసం లక్షలాది మంది విద్యార్థులు ఎప్పటినుంచో టెలి(గ్రామ్)ను ఉపయోగిస్తున్నారని.. దీనిపై నిషేధం విధించడం వల్ల వారు నష్టపోయే ప్రమాదముందని పేర్కొన్నారు. అసలు ఈ ఆలోచన పేపర్ లీక్‌లు అరికట్టడానికి ఎలా ఉపయోగపడుతుందని ప్రశ్నించారు.



### భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న పవన్ కల్యాణ్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అంతకుముదు ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆయనకు పండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సీఎం రేవంత్ క్వాష్ పిటిషన్లపై విచారణ పూర్తి.. తీర్పు రిజర్వ్

సీఎం రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో సుదీర్ఘ విచారణ ముగిసింది. గత కొన్ని రోజులుగా ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం ఇవాళ ఈ కేసులపై తన తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లుగా ప్రకటించింది. 2019లో జరిగిన హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల సమయంలో అప్పటి మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్న రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అయితే, ఆ ప్రచార పర్వంలో రేవంత్‌రెడ్డి ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారంటూ సూర్యాపేట, హుజూర్‌నగర్, కోదాడ పోలీస్ స్టేషన్లలో వేర్వేరుగా మొత్తం 5 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. పుర్మీషన్లు లేకుండా ర్యాలీలు నిర్వహించడం, రోడ్‌షోల ద్వారా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం వంటి ఆరోపణలను పోలీసులు చార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు.






## 17 రోజులుగా చంచల్‌గూడ జైలులోనే.. హైకోర్టును ఆశ్రయించిన బాల్క సుమన్

- చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న బాల్క సుమన్
- విద్వేషపూరిత ప్రసంగాలు చేశారనే ఆరోపణలపై నమోదైన కేసు
- 30న బాల్క సుమన్‌ను బంజారాహిల్స్ పోలీసులు నాటకీయ పరిణామాల మధ్య అరెస్ట్

## ఆ ఒప్పందం ఫైనల్ కాదు.. నచ్చకపోతే మళ్లీ దాడులు: ట్రంప్

- ఇరాన్ లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరికలు
- జీ7 సదస్సు నేపథ్యంలో ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ట్రంప్



## రూ.2 వేల కోట్ల అవినీతిని హరీశ్‌రావు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

- ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖలో రూ.2 వేల కోట్ల అవినీతి నిరూపిస్తే రాజీనామా
- మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ సవాల్
- రూ.1100 కోట్ల టెండర్‌లో రూ.2 వేల కోట్ల అవినీతి ఎలా జరిగింది

# పేదల ఇళ్లు కూలుస్తూ సీఎం రేవంత్ పైశాచిక ఆనందం

### బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

హైదరాబాద్ తెలంగాణ వాణి)

రాష్ట్రంలో పేదలకు ఇళ్లు నిర్మించకుండా, వారి ఇళ్లను కూలగొడుతూ సీఎం రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ పార్టీ కార్యకర్తలకు ఎస్ఐఆర్‌పై బుధవారం నియోజకవర్గంలోని వెంకటగిరి వద్ద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిట్లర్ తనకు స్ఫూర్తి అంటూ ముఖ్యమంత్రి చెప్పుకోవడం ఆయన నిజస్వరూపమన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు ప్రజా బాగోగులు విస్మరించి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలిచేది బీఆర్ఎస్ .. పార్టీ కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలన్నారు. ఓటరు జాబితా ప్రక్షాళన పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒక్క ఓటు పోకుండా కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, మాజీ మంత్రి అజయ్ కుమార్ పాల్గొన్నారు.



## గోలేటీలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఆత్రం సుగుణక్క



**రెబ్బన : జూన్ 17 (తెలంగాణ వాణి )**
రెబ్బెన : రెబ్బెన మండలంలోని గోలేటి గ్రామానికి చెందిన కోట పద్మ--భీమయ్య దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీర శ్యాం నాయక్ పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను పొందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

## మందమర్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గజ్జెల చందర్ విజయం



**మందమర్రి, జూన్ 17 (తెలంగాణ వాణి విలేకరి)**
మందమర్రి ప్రెస్ క్లబ్ లొ బుధవారం హడ్ హక్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా అధ్యక్ష పదవికి జరిగిన పోటీలో గజ్జెల చందర్ విజయం సాధించారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా ఎండి. సలాముద్దీన్, కోశాధికారిగా సకినాల శంకర్ ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సాగగా, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గజ్జల చందర్ మాట్లాడుతూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన హడ్ హక్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు మద్దతుగా నిలిచి గెలుపుకు సహకరించిన ప్రెస్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధి, జర్నలిస్టుల సంక్షేమం కోసం అందరినీ కలుపుకొని పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. సభ్యుల సహకారంతో ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, హడ్ హక్ కమిటీ ప్రతినిధులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

## నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవంలో మోహన్‌రావు పాటిల్



**నిర్మల్ - భైంసా: జూన్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో నర్సింగ్ విద్యను అభ్యసించే విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన దర్శిని నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు పాటిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జీడీఆర్ ట్రస్ట్ చైర్మన్,దర్శిని నర్సింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి డాక్టర్ అనిల్‌కుమార్ ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొన్న మోహన్‌రావు పాటిల్ కళాశాలను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా ట్రస్ట్ చైర్మెన్ మాట్లాడుతూ నర్సింగ్ విద్య సేవాభావానికి ప్రతీకగా నిలిచే గొప్ప వైద్య విద్య అని పేర్కొన్నారు. భైంసా ప్రాంతంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు కల్పిస్తున్న డాక్టర్ అనిల్‌కుమార్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. స్థానిక యువత,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నర్సింగ్ రంగంలో రాణిస్తూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాదవ్ సుభాష్, డాక్టర్ మధుసుధన్ పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## టీచర్స్ డైరీ'ని ఆవిష్కరించిన . కలెక్టర్



**ఆదిలాబాద్, జూన్ : 17 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 2026-27 విద్యా సంవత్సర కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, ఈ విద్యా సంవత్సరం నుండి అమలు చేయబోయే 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమ వివరాలపై అధికారులతో చర్చించి దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని మెరుగుపరిచేందుకు రిసోర్స్ పర్సన్ ఆర్.పి. సంతోష్ కుమార్ రూపొందించిన 'టీచర్స్ డైరీ'ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా విద్యాశాఖాధికారి మాధవి, సంక్షేమ అధికారి మిల్కా, ఏఎంఓలు, రిసోర్స్ పర్సన్లు, అకడమిక్ కో ఆర్డినేటర్లు, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకం

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జూన్ : 17 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడంలో అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో లెక్చరర్ల తో ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. "నాణ్యమైన విద్య... ఉజ్వల భవిష్యత్తు" అనే ధ్యేయంతో ప్రభుత్వం పనిచేస్తోందని, మారుతున్న కాలానికి, సాంకేతికతకు అనుగుణంగా లెక్చరర్లలో



బోధనా నైపుణ్యాలను పెంపొందించేందుకు నెల రోజుల శిక్షణా తరగతులను రూపకల్పన చేసినట్లు వివరించారు. ప్రభుత్వ కళాశాలల్లోని విద్యార్థులకు అత్యుత్తమ ఫలితాలు అందేలా నూతన బోధనా పద్ధతులను అవలంబించాలని లెక్చరర్లకు పిలుపు నిచ్చారు. నెల రోజులకు పైగా సాగే ఈ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని అధ్యాపకులందరూ పూర్తి బాధ్యతతో, శ్రద్ధతో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖ అధికారి జాదవ్ గణేష్ కుమార్, ప్రిన్సిపాల్స్ బస భగవాన్లు, కె. సునీల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వరపతి, జిల్లా పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, తెలంగాణ మైనారిటీస్ సంక్షేమం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల జూనియర్ లెక్చరర్లు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఇతర జూనియర్ లెక్చరర్లు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే మంచి విద్య అందుతుంది: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్, జూన్ 17(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. బుధవారం కుంటాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయులు, సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బడికి హాజరుకాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చేలా చూడాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచిస్తూ, అపరిశుభ్రతపై అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్, చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కూడా అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు లెక్కలు చేయించి, పలు ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను పరీక్షించారు. పాఠ్యాంశాలతో పాటు విద్యార్థుల నైపుణ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు



సూచించారు. పాఠశాల ప్రాంగణంలోని ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించి మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. వసతి గృహాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని ఆదేశించారు. అనంతరం కుంటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలు, రికార్డులను పరిశీలించారు. కాలానుగుణ వ్యాధుల నేపథ్యంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం అందకూర్



గ్రామ ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించి, చిన్నారులతో ముచ్చటించారు. విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, తహసీల్దార్ కమల్ సింగ్, ఎంపీడీఓ వనజ, మండల విద్యాధికారి ముత్యం, సర్పంచ్ గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య

**మంచిర్యాల,జూన్ 17 (తెలంగాణ వాణి):**
కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్లక్ష్యానికి తావు లేకుండా నిర్మాణ పనులు నిర్వహించాలని, నిర్మాణ సామగ్రి నాణ్యత, భద్రతా ప్రమాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న వసతులు, విద్యా సదుపాయాలు, భోజనం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల కూడా శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు నమోదు, అకడమిక్ రికార్డులు, ఇతర పరిపాలన రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులతో సమావేశమై



విద్యార్థుల అభ్యాస స్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం, క్రమశిక్షణ, నాణ్యమైన బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. వంటగది, స్టోర్ రూమ్, తరగతి గదులు, వసతి గదులు, ఇతర సౌకర్యాలను పరిశీలించి విద్యార్థినుల సంక్షేమం, భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## వెండి తెరపై మెరిసిన బాసర బాలుడు వినయ్‌కు ఘన సన్మానం

**నిర్మల్ - బాసర: జూన్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా బాసర క్షేత్రానికి చెందిన బాలుడు గురప్ప వినయ్ వెండి తెరపై నటించి గ్రామానికి, పాఠశాలకు గుర్తింపు తీసుకురావడం హర్షణీయమని పలువురు అభినందించారు. బాసరకు చెందిన గురప్ప రాజేశ్వర్ -- సరస్వతి దంపతుల కుమారుడు వినయ్ ఇటీవల విడుదలైన "సింగ్ గీతం" చిత్రంలో బాలనటుడిగా నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాడు. ఈ సందర్భంగా బాసరలోని నాగభూషణం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వినయ్‌ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. చిన్న వయస్సులోనే సినీ రంగంలో ప్రతిభ చాటుతూ బాసర గ్రామం పేరుతో పాటు పాఠశాల ఖ్యాతిని రాష్ట్రవ్యాప్తంగా చాటినందుకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా హార్కర వేణుగోపాల్ రావు జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి: జూన్, 17 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
ప్రభుత్వ సలహాదారులు హార్కర వేణుగోపాల్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని రామగుండం నియోజకవర్గంలో 27వ డివిజన్ కార్పొరేటర్ అయేషా--వాజీద్ ఖాన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు . జన్మదిన వేడుకలను సేవా దినోత్సవంగా జరుపుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలిచే విధంగా కార్యక్రమాలు చేపట్టారు. రామగుండంలోని తబిత ఆశ్రమంలో హార్కర వేణుగోపాల్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆశ్రమంలోని అనాథ పిల్లలతో కలిసి జన్మదిన సంబరాలు జరుపుకుని వారికి మిఠాయిలు పంపిణీ చేశారు. అలాగే ఆశ్రమంలో నివసిస్తున్న పిల్లలకు, నిర్వాహకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అయేషా--వాజీద్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజాసేవను లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్న హార్కర వేణుగోపాల్‌రావు సేవా స్ఫూర్తి అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. వారి జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా అవసరమైన వారికి సహాయం చేసే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలో మానవతా విలువలను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తాయని తెలిపారు. అనంతరం హార్కర వేణుగోపాల్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై పోరాటలకు సిద్ధం కండి

**సిపిఐ సినియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కార్యకర్తలకు పిలుపు.**

**హుస్నాబాద్ జూన్ 17 (తెలంగాణ వాణి ఆర్ సి)**
దేశాన్ని పాలిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ లక్షల కోట్ల అప్పులు చేసి దేశ సంపద నంత కార్పోరేట్ శక్తులకు దోచి పేలుతున్నాడని సిపిఐ సినియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ధ్వజమెత్తారు. అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో హుస్నాబాద్ మండల కౌన్సిల్ సభ్యుల సమావేశని ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రధాని నరేంద్ర మోడీ 214 లక్షల కోట్ల అప్పులు చేసి దేశ ప్రజలపై పన్నుల రూపంలో భారం పెంచుతున్నాడని దేశవ్యాప్తంగా ఆగస్టు 6 నుండి సిపిఐ పాదయాత్రలు చేసి సెప్టెంబర్ 1 ఢీల్లీలో ఆందోళన కార్యక్రమాలకు కార్యకర్తలు ప్రజలు సిద్ధం కావాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్రతిష్ట వస్తుందని ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులు వెంటనే మంజూరి చేయాలని




పేదలకు ఇచ్చే ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయాలకు అతీతంగా ఇవ్వాలని చాడ వెంకటరెడ్డి సిఎం రెవంత్ రెడ్డిని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ,సిపిఐ మండల సహాయ కార్యదర్శి పొదిల కుమారస్వామి, సిపిఐ మండల నాయకులు జంగ విజయ,కొయ్యడ కొమురయ్య, అయిలేని మల్లారెడ్డి, పిట్టల మొగిలయ్య, మౌటం బాలయ్య,పూదరి రఘుపతి, పెద్ది నిర్మల, దండుగుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు షాక్.. కాంగ్రెస్‌లో చేరిన జాండ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్

### పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ



**నార్నూర్,జూన్ :17 (తెలంగాణ వాణి )**
నార్నూర్ మండలం జాండ గ్రామానికి చెందిన సర్పంచ్ మేశ్రం చందర్ షావ్, ఉపసర్పంచ్ కుంరం సుమన్ బాయి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,కుమురంభీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ సమక్షంలో వారు కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుగుణ వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే వార్డు సభ్యులు తొడసం రాజు, కుంరం బాదు బాయి, దను బాయి, పూసం బాధిరావుతో పాటు గ్రామ పటేల్ యదోషావ్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీలో చేరిన నాయకులు కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోంజీ,ఒంనాద్,రాజు,గోద్రు,మాణిక్,గిరిజ బాయి, లక్ష్మిన్, చిన్ను,ప్రబత్ రావ్, బీంరా వ్, నార్నూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చవాన్ గోవింద్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షేక్ మహమ్మద్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మనే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి రెండు ఆర్టీసీ బస్సులు ఢీ



**ఇంద్రవెల్లి :17 జులై (తెలంగాణ వాణి )**
ఇంద్రవెల్లి రహదారిపై బుధవారం 2 ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. ఈ ఘటనలో పలువురు ప్రయాణికుల గాయపడినట్లు స్థానికులు తెలిపారు. ఉట్నూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఇంద్రవెల్లి నుంచి గుడిహత్నూర్ వైపు వెళ్తుంది. ఏమాయి కుంట శివారులో రోడ్డు పక్కన నిలిపి ఉన్న లారీని క్రాస్ చేసి ముందుకు వెళ్లే క్రమంలో మరో ఆర్టీసీ బస్సు రావడంతో రెండు బస్సులు ఢీకొన్నాయి. దీంతో ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి.

## విద్యార్థిని మద్దెనపల్లి వైష్ణవికి సన్మానం.




**ఇబ్రహీంపట్నం జూన్ 17 (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్ష కొండ గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని మద్దెనపల్లి వైష్ణవి టీ,జీ,ఎస్,డబ్ల్యూ,ఆర్, జె,సి,( సి ఓయ్, ఈ.) ఎంట్రెన్స్ టెస్ట్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు.అర్హత పరీక్షలో ఉత్తీర్ణురాలై ములుగు సి ఓ ఇ కళాశాలలో లో సీటు సాధించారు ప్రధానోపాధ్యాయుడు జి.రాజేందర్ మాట్లాడుతూ మా కళాశాలకు మంచి గుర్తింపు తెచ్చినందుకు చాలా సంతోషంగా ఉందనిఅన్నారు. ప్రధానోపాధ్యాయుడు సర్పంచ్ ఫోనుకంటి వెంకట్ వైష్ణవి కి పుష్పగుచ్చంతో సన్మానించారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్.శివకృష్ణ ఇమోనియల్,మమత సునీత,త్రినాధ్,మహేష్ మాధురి, స్వామి, సుజాత,అనిత, మల్లికార్జున్ నరేందర్, సర్పంచ్ ఫోనుకంటి వెంకట్,ఉప సర్పంచ్ తుమ్మల జయ సామిల్ వార్డు సభ్యుడు కాలేశ్వర రాకేష్,పిసక చంద్రయ్య పాల్గొన్నారు.

## పోసాన్ పల్లి గ్రామంలో దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కొమురవెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్



**కొమురవెల్లి.జూన్.17(తెలంగాణ వాణి ప్రతినిధి)**
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని పోసాన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి తల్లి సుశీల దశదినకర్మ కార్యక్రమం బుధవారం రోజున గ్రామంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ కార్యక్రమానికి హాజరై, సుశీల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సుశీల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పోసాన్ పల్లి గ్రామ సర్పంచ్ జగ్రిపోతుల నర్సింహులు, గురువన్న పేట గ్రామ సర్పంచ్ జాంగిర్ గౌడ్, నాయకులు వంగలి నర్సింహులు , లింగంపల్లి కనకరాజు, గొల్లపల్లి శ్రీనివాస్, అశోక్, బొచ్చు ఎల్లయ్య యాదవ్, కొరిమి మధు, భాస్కర్, చంద్రం, చింతల రమేష్ రాజ్ , గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని నివాళులర్పించారు.

## జమ్మికుంట మండల ఫోటో స్టూడియోల బంద్ జయప్రదం

**నూతన ధరలు రేపటి నుండి అమలు**



**జమ్మికుంట, జూన్ 17, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
జమ్మికుంట మండలంలోని ఫోటో స్టూడియోల యజమానులు చేపట్టిన బంద్ విజయవంత మైందని, ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఫోటోగ్రాఫర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఎండి. ముస్తఫా పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన ఐకమత్యాన్ని, సహాయ సహకారాలను కొనసాగించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రస్తుతం మార్కెట్‌లో ముడిసరుకుల ధరలు, ప్రింటింగ్ ఖర్చులు మరియు స్టూడియో సంబంధిత వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ భారాన్ని దృష్టిలో ఉంచుకుని, తప్పనిసరి పరిస్థితుల్లో ఫోటో స్టూడియోల సేవల ధరలను స్వల్పంగా సవరించడం జరిగింది. ఈ నూతన ధరలు రేపటి (జూన్ 18) నుండి మండలంలోని అన్ని స్టూడియోలలో అమలులోకి వస్తాయి" అని స్పష్టం చేశారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు చిన్నింటి నాగేందర్, జమ్మికుంట మండల అధ్యక్షులు ఎండి. ముస్తఫా, ఉపాధ్యక్షులు యండి. అజార్, ప్రధాన కార్యదర్శి దొడ్డె ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు పొనగంటి విజయ్రాజులతో పాటు ఫోటోగ్రాఫర్లు రత్నకుమార్, రాంబాబు , రవి, సునీల్ , ఉపేందర్, తోట రాజేందర్, గౌతం, నాని, శ్రీను, ప్రవీణ్, అంబాల హరీష్, సురోజు శ్రీనాథ్, మడుపు సంతోష్, జానీ, ప్రేమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా పథంలో యువతకు ఆదర్శం

- ఘనంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆలగుంట రాజేశం జన్మదిన వేడుకలు
- రక్తదాన శిబిరం 30 మంది యువకులు రక్తదానం

**పెద్దపల్లి :జూన్,17(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
సమాజ సేవలోనే పరమార్థం దాగి ఉందని, నేటి యువత సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలగుంట రాజేశం పిలుపునిచ్చారు. అంతర్గాం మండల కేంద్రంలో ఆలగుంట రాజేశం జన్మదిన వేడుకలను యువనాయకులు, కార్యకర్తలు అత్యంత వైభవంగా, అర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సామాజిక, సేవా కార్యక్రమాలను చేపట్టారు.

**ఘనంగా రక్తదాన శిబిరం :**
ఆలగుంట రాజేశం జన్మదినాన్ని పురస్కరించుకొని అంతర్గాం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 30 మంది యువనాయకులు, కార్యకర్తలు అత్యంత ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతూ.. రక్తాన్ని సృష్టించలేమని, ప్రాణాపాయంలో ఉన్న ఒకరిని కాపాడటానికి రక్తదానం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని ఒక బాధ్యతగా స్వీకరించాలని కోరారు.





తన జన్మదినం రోజు యువకులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం ఆస్పత్రి లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

**తబిత ఆశ్రమంలో అన్నదానం.**
అనంతరం రామగుండంలోని తబిత బాలల సంరక్షణ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమ పిల్లల మధ్య ఆలకుంట రాజేశం కేక్ కట్ చేసి, వారికి స్వీట్లు పంచిపెట్టి ఆనందాన్ని పంచుకున్నారు. ఆ తర్వాత పిల్లలతో కలిసి కూర్చొని భోజనం చేశారు. ఆశ్రమ నిర్వాహకులు, పిల్లలు రాజేశంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**నేటి యువతకు ఆదర్శం.**
హంగూ ఆర్భాటాలకు పోకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా రక్తదానం, అన్నదానం వంటి కార్యక్రమాలతో పుట్టినరోజు జరుపుకోవడం ద్వారా ఆలగుంట రాజేశం నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని తోటి నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దొబ్బల తరుణ్ కుమార్,ఒల్లెపు సాయికుమార్, అలకుంట సంజీవ్,బానాల రాజేష్,దండుగుల రఘు,కార్తిక్ నాయక్ ,దరంగుల రాజ్‌కుమార్ వరప్రసాద్,దొబ్బల వంశీ, లక్ష్మీనా రాయణ, నంద,పెద్ద సంఖ్యలో యూత్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక యువత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు ఎస్టీపీలు మంజూరు

- రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.45 కోట్ల నిధులు
- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్
- సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన కృతజ్ఞతలు

**హుజురాబాద్, జూన్ 17: (తెలంగాణ వాణి ప్రతినిధి ) :**
హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో మురుగు నీటి శుద్ధీకరణ కోసం ఎస్టీపీలు (సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు) ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో పాటు ప్రాజెక్టుల ఏర్పాటుకు రూ. 45 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు.రాష్ట్రంలో పెరుగుతున్న జనాభా, పట్టణ ప్రాంతాల నుంచి రోజువారీగా వెలువడుతున్న మురుగు నీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ నేపథ్యంలో మురుగు నీటిని శుద్ధి చేసి పునర్వినియోగానికి అనుకూలంగా మార్చేందుకు ఎస్టీపీల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హుజురాబాద్ మున్సిపాలిటీకి రెండు ఎస్టీపీలు, జమ్మికుంట మున్సిపాలిటీకి ఒక ఎస్టీపీ మంజూరైనట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల అవసరాన్ని, స్థానిక పరిస్థితులను అధికారుల దృష్టికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసిందన్నారు.మున్సిపాలిటీల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని ప్రణవ్ తెలిపారు. హుజురాబాద్, జమ్మికుంట ప్రజల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మంగళవారం మార్కెట్‌ను యధావిధిగా నిర్వహించాలి

**- ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి**

**హైదరాబాద్/ శేరిలింగంపల్లి జూన్ 17(తెలంగాణవాణి విలేఖరి )**
మియాపూర్ డివిజన్, న్యూ కాలనీ శివాలయం ఎదురుగా ఉన్న గ్రౌండ్ వద్ద ప్రతి మంగళవారం నిర్వహించే మార్కెట్ స్ట్రీట్ వెండర్స్ ను అడ్డుకున్న సిఆర్పీఎఫ్, స్థానిక పోలీసులు, మార్కెట్ ప్రాంతానికి చేరుకుని సీఆర్పీఎఫ్ కేంద్ర అధికారులతో మాట్లాడి స్ట్రీట్ వెండర్స్ సమస్య పరిష్కరించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.మియాపూర్ డివిజన్, న్యూ కాలనీ శివాలయం వద్ద ఉన్న గ్రౌండ్ లో గత 20 సంవత్సరాలు గా ప్రతి మంగళవారం కురాగాయలు , పండ్లు, చిన్న వ్యాపారాలతో బ్రతుకుతున్న స్ట్రీట్ వెండర్స్ ను షాప్ పెట్టనీయకుండా సి.ఆర్.పీ.ఎఫ్ వారు, స్థానిక పోలీసులు అడ్డుకుంటున్నారని తెలియగా వెళ్లి స్ట్రీట్ వెండర్స్ మాట్లాడి సమస్యను తెలుసుకుని



సీఆర్పీఎఫ్ కేంద్ర అధికారులతో మాట్లాడి ప్రతి మంగళవారం వారి వ్యాపారాలు అక్కడే జరుపుకునేలా చర్యలు తీసుకున్న చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఇదే ప్రాంతంలో ప్రతి మంగళవారం స్ట్రీట్ వెండర్స్ మార్కెట్ ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు నిర్వహించకుంటూ బ్రతుకుతు న్నారని, వారు ప్రతి రోజు వేరే వేరే ప్రాంతాలలో మార్కెట్ ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు చేసుకుంటున్నారని,ఇక్కడ వ్యాపారాలు నిర్వహించే అందరూ పేదవారని వీళ్ళను అడ్డుకున్న వాళ్ళు మొన్న రేవంత్ రెడ్డి మీటింగ్‌కు ఏ విధంగా అనుమతించారని ప్రశ్నించారు, సంబంధిత అధికారులతో మాట్లాడి ఇదే ప్రాంతంలో వ్యాపారాలు నిర్వహించే విధంగా అనుమతులు ఇప్పించడం జరిగింది,ఈ విషయమై మార్కెట్ వ్యాపారులు ఎంపీ కి , రవికుమార్ యాదవ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బి ఎస్ ఎన్ కిషోర్ యాదవ్,మహేష్ యాదవ్,లక్ష్మణ్, గణేష్, పట్టాభిరామ్, పవన్, విజయేందర్, శ్రీనివాస్ ,రాము, బసవ శివ, శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్ , మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురం గ్రామంలో పునః ప్రారంభమైన ప్రభుత్వ పాఠశాల

**డిండి జూన్ 17( తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి కేంద్రంలోని ఖా నాపురం గ్రామంలో గత మూడు సంవత్సరముల నుండి మూతబడి ఉన్నటువంటి ఎంపీ యుపిఎస్ ఖానాపూర్ పాఠశాలను పునః ప్రారంభించడం ఎంతో సంతోషముగా ఉన్నదని గ్రామ సర్పంచ్ తిప్పర్తి ప్రతిమ విజయేం దర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి మాట్లాడుతూ అన్ని వనరులను వినియోగించుకొని అవకాశాన్ని గ్రామంలోని విద్యార్థులు సద్వినియోగించుకొని ఉన్నత ప్రయోజకులు కావాలని గ్రామ సర్పంచ్ శ్రీమతి తిప్పర్తి ప్రతిమ విజయేందర్ రెడ్డి కోరారు. మూతపడిన



టువంటి ప్రాథమికోన్నత పాఠశాల తో పాటు ప్రీ ప్రైమరీ పాఠశాలను కూడా బుధవారం రోజు ప్రారంభించి విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి పగిడిపాటి నర్సింహ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోప్య నాయక్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్, గ్రామ ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.పాఠశాలను పునః ప్రారంభించడం జరిగినది. పాఠశాల పున ప్రారంభం రోజే 20 మంది విద్యార్థులు పాఠశాలలో జాయిన్ కావడం జరిగినది.

## జెడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్

**పెద్దపల్లి: జూన్ 17(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) టి టి ఎస్ అంతర్గాం గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్ బుధవారం సందర్శించి విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కొత్త విద్యా సంవత్సరంలో విద్యార్థులు విద్యాభ్యాసంలో రాణించాలని ఆకాంక్షిస్తూ పాఠ్యపుస్తకాలను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న కంప్యూటర్ శిక్షణా తరగతులతో పాటు ఇతర విద్యా కార్యక్రమాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యాస స్థాయి, బోధనా విధానాలు, పాఠశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకునేలా కంప్యూటర్ విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల



నమోదు సంఖ్యను మరింత పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులతో చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్న విషయాన్ని ప్రజలకు చేరవేసి, మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సహకారంతో గ్రామంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, విద్యా రంగ అభివృద్ధికి గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులుగా గుడాల సత్యనారాయణ

**మెదక్ జిల్లా జూన్ 17 :(తెలంగాణ వాణి ప్రతినిధి)**
మంగళవారం రోజున కళాభారతి లో నిర్వహించినటువంటి తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర మరియు జిల్లా కమిటీ నియామకం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా మెదక్ జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు గుడాలసత్యనారాయణ ను రాష్ట్ర కమిటీ నియమించారు . ఈ సందర్భంగా గుడాల సత్యనారాయణ మాట్లాడుతూ..... 14 సంవత్సరాలు అలుపెరుగని పోరాటంలో ఉద్యమ కళాకారులు తెలంగాణ సాధించడానికి ఎంతగానో కృషి చేశామని తెలిపారు . గత ప్రభుత్వం కళాకారులకు అండగా నిలుస్తామని చెప్పి ఎన్నికల్లో గెలిచి మొండి చేయి చూపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టోలో తెలిపినప్పటికీ మూడు సంవత్సరాలు కావస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై కళాకారులు ఇబ్బందులకు గురై మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా కళాకారులపై ప్రేమ చూపి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఇప్పటికైనా నిరుద్యోగ కళాకారుల అండగా నిలుస్తారని ఆశతో ఉన్నాం అన్నారు. జై ఉద్యమ కళాకారుల అని నినాదాన్ని తెలిపారు.



## ఖాజిపల్లి జిఎంఆర్ కాలనీలో ప్రజలకు సకల సౌకర్యాలు

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు, జూన్ 17, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజిపల్లి జిఎంఆర్ కాలనీలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని, త్వరలోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్ట బోతున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం ఖాజి పల్లి పరిధిలోని జిఎంఆర్ కాలనీ, జర్నలిస్ట్ కాలనీలలో ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సర్వే నెంబర్ 181 లో ప్రజల సౌకర్యార్థం గుడి, మసీదు, చర్చి, స్మశాన వాటిక, అంగన్వాడి, చట్ పూజ ఘాట్, క్రీడా మైదానం, ప్రాథమిక పాఠశాల నిర్మాణాలకు త్వరలో స్థలాలు కేటాయించి, భవన నిర్మాణాల పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్ట్ కాలనీలో సీసీ రోడ్డు, అంతర్గత మురుగు నీటి కాలువల నిర్మాణాలకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జిఎంఆర్ కాలనీలో గ్రామ దేవత గుడి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుష్మ శ్రీకాంత్, తహసిల్దార్ ఆంథోనీ, మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెల్గొండలో గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



**జగిత్యాల/ బుగ్గారం: 17 జూన్ (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ గ్రామంలో గంగపుత్రుల దశాబ్దాల కల నెరవేరుతోంది అని గంగపుత్ర సంఘ సభ్యులు అందరూ సంతోషం వ్యక్తం చేశారు . పచ్చల్ చెరువు ఆవరణలో శ్రీ గంగాదేవి ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఘనంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వేద మంత్రాల మధ్య గోపూజ, వినాయక పూజ, పుణ్యవచనం జరిపించి, మహా మంగళ హారతి ఇచ్చారు. పుణ్య దంపతులతో హోమం జరిపించారు. ఆలయ నిర్మాణంతో చెరువు కట్ట పరిసరాలు సుందరంగా మారనున్నాయి. కార్యక్రమంలో సర్పంచ్ నీలం నందిని సంతోష్, కార్యదర్శి శైలజ, ట్రస్ట్ అధ్యక్షుడు జెల్ల నర్సయ్య, ఉపాధ్యక్షుడు జెల్ల సంతోష్, గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన సివిల్ సప్లై అధికారులు



**నాగిరెడ్డి పేట్ మండలం జూన్ 17:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని పలు గ్రామాలలో సివిల్ సప్లై అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు . ఈ సందర్భంగా ఇన్ఫోసిస్టెంట్ అధికారులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు వేగం పెంచాలన్నారు . కొనుగోలు సెంటర్ ఇన్చార్జిలు పూర్తి శ్రద్ధతో ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు . నేటి వరకు ధాన్యం కొనుగోలు సెంటర్ నుండి రైస్ మిల్లులకు సరఫరా చేసిన ధాన్యం విలువలు తెలుసుకొని , సరఫరా చేయడానికి ఎన్ని రాష్ట్రాల్లో గాని ఉండొచ్చని అంచనా వేసి చెప్పాలన్నారు . ఈ సందర్భన కార్యక్రమంలో డీఎస్పీ శేఖర్ రెడ్డి , ఎస్సై శ్రీనివాస్ రావు, కొనుగోలు సెంటర్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు .

## వాహనదారులకు లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరి.



**హుస్నాబాద్ జూన్ 17 (తెలంగాణ వాణి ఆర్ సి)**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ప్రాముఖ్యత పై వివరించి, రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సందర్భం గా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, ద్విచక్ర వాహనదారులుతప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల ను నివారించేందు కు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనల నుపాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఎస్ సిబ్బంది నాంపల్లి కుమార్, రాజు, లక్ష్మీ నారాయణ, పీసీ హోంగార్డ్ చంద్రశేఖర్ రాజుతదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం శివాలయం అభివృద్ధికి 36 లక్షల రూపాయల సొంత నిధులు అందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.

- **శివాలయం మండప నిర్మాణానికి శంకుస్థాపన.**
- **గతంలో దేవాలయం అభివృద్ధికి 16 లక్షల రూపాయల సొంత నిధుల విరాళం.**





**పటాన్ చెరు జూన్ 17 (తెలంగాణ వాణి రిపోర్టర్):**
జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ జీవన జ్యోతిర్లింగం శివాలయం అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆలయం ఆవరణలో నూతనంగా నిర్మించ తలపెట్టిన కీర్తిశేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక శివాలయం మండప నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండప నిర్మాణానికి 36 లక్షల రూపాయల సొంత నిధులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు. గతంలోనూ ఆలయంలో సాలహారం నిర్మాణానికి 16 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గం వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా అందరిలో భక్తి భావం పెంపొందించడంలో భాగంగా సొంత నిధులతో దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించు కోవాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లోనూ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, తహసిల్దార్ ఆంథోనీ, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నకిలీ, నాణ్యతలేని విత్తనాలపై ఉక్కుపాదం

**రైతులు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, జూన్ : 17 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో రైతాంగం ప్రస్తుతం విత్తనాలు నాటుతున్న నేపథ్యంలో నకిలీ, నాణ్యతలేని, నిషేధిత విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. రైతులను మోసగించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నాయని, ఇప్పటివరకు సుమారు 220 మంది ఎరువులు, విత్తనాల డీలర్ల దుకాణాలను తనిఖీ చేసినట్లు వెల్లడించారు. నకిలీ లేబుళ్లు, బ్యాచ్ నంబర్లు లేకుండా విక్రయాలు జరపడం, అనధికారిక, నిషేధిత విత్తనాలను విక్రయించడం వంటి ఏడు వేర్వేరు ఘటనల్లో 18 మంది వ్యక్తులపై ఏడు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో రూ. 10.20 లక్షల విలువైన 1,181 పత్తి విత్తన ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, వాటి నమూనాలను పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపినట్లు పేర్కొన్నారు. విత్తనాల చట్టం–1966, నిత్యావసర వస్తువుల చట్టం–1955 కింద సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ విత్తన ఇన్స్పెక్టర్లు ఇప్పటివరకు 86 విత్తన నమూనాలను పరీక్షల కోసం పంపినట్లు వెల్లడించారు. సబ్సిడీ ఎరువులతో ఇతర రసాయన మందులను లింక్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్న ఇంద్రవెల్లి మండలంలోని డీలర్లకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నిబంధనలు పాటించని డీలర్ల లైసెన్సులను తక్షణమే రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి విక్రయానికి సంబంధించి లాట్ నంబర్, గడువు ముగిసే తేదీ, విత్తన రకం స్పష్టంగా ఉన్న పక్కా బిల్లును రైతులకు తప్పనిసరిగా అందజేయాలని ఆదేశించారు. అలాగే దుకాణాల ముందు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు, అందుబాటులో ఉన్న నిల్వల వివరాలతో బోర్డులను ప్రదర్శించాలని సూచించారు. రైతులు కేవలం లైసెన్స్ పొందిన దుకాణాల్లోనే విత్తనాలను కొనుగోలు చేయాలని, తక్కువ ధరల ఆశ చూపే అపరిచితులు, సంచార వాహనాల వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ప్రతిసారి దుకాణదారుడి సంతకంతో కూడిన బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలని, పంట చేతికి వచ్చే వరకు విత్తన సంచి, ట్యాగ్, బిల్లును భద్రపరచుకోవాలని తెలిపారు. పంట నష్టపోయినప్పుడు పరిహారం పొందేందుకు ఇవే కీలక ఆధారాలని పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతి లేని హెచ్‌టీ కాటన్ (బీటీ–3) విత్తనాల విక్రయం, వినియోగం చట్టరీత్యా నేరమని, రైతులు ధృవీకరించిన బీటీ పత్తి విత్తనాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 7,35,140 పత్తి విత్తన ప్యాకెట్లు, 3,244 టన్నుల సోయా విత్తనాలు, 210 టన్నుల కంది విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతుల అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. నకిలీ లేదా నిషేధిత విత్తనాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప వ్యవసాయాధికారి, ఏడీఏ కార్యాలయం లేదా జిల్లా వ్యవసాయ అధికారికి 8977742856 నంబర్ ద్వారా సమాచారం అందించాలని రైతులకు పిలుపునిచ్చారు.

# గీతంలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు



**పటాన్ చెరు, జూన్ 17, వి(తెలంగాణ వాణీ రిపోర్టర్)**
గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రారంభం వెల్లడించిన ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 2026–27 విద్యా సంవత్సరానికి అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశాలు కొనసాగుతున్నట్టు బుధవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఒక కీలక విద్యా మైలు రాయిగా, విశ్వవిద్యాలయం తన బహుళ విషయక అభ్యాస పర్యావరణ వ్యవస్థను మరింత విస్తరిస్తూ, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను ప్రారంభించినట్టు తెలియజేశారు. హైదరాబాదు ప్రాంగణం ఈ ఏడాది అనేక కొత్త కోర్సులను ప్రవేశపెట్టిందని తెలిపారు. వాటిలో ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ కింద నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఏ బీఈడీ, బీఎస్సీ బీఈడీ; బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సహకారంతో బీబీఏ (ఎంటర్ ప్రెన్యూర్ షిప్); అలాగే బీఎస్సీ మైక్రోబయాలజీ, ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, ఎంటెక్ రోబోటిక్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎం.ఫార్మా (ఇండస్ట్రియల్ ఫార్మసీ -- పీసీఐ ఆమోదం పొందాల్సి ఉంది) వంటివి ఉన్నట్టు వివరించారు. ఈ మార్పుచేర్పులు, అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ పోకడలు, సామాజిక అవసరాలకు అనుగుణంగా విద్యను తీర్చిదిద్దాలనే గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయన్నారు. గీతం హైదరాబాదు ప్రత్యేకత, దాని లిబరల్ ఎడ్యుకేషన్ ఫ్రేమ్ వర్క్ అని, ఇది విద్యార్థులకు వివిధ విభాగాలలో మేజర్, మైనర్లను కలపడానికి వీలుకల్పిస్తూ, ఆయా విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా విద్యనభ్యసించ వచ్చని తెలిపారు. ఈ విధానం అభ్యాసకులను భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే నైపుణ్యాలను పెంపొందించుకుంటూ, జ్ఞానంలో లోతు, విస్తృతి.. రెండింటినీ పొందేందుకు అనుమతిస్తుందన్నారు. గీతం ప్రవేశ పరీక్ష (గాట్–2026) ద్వారా గానీ, లేదా టీజీ/ఏపీ ఈఏపీసెట్, ఎన్ సెట్, నాటా, జేఈఈ, సీయూసెట్, క్యాట్ (**TG & AP EAPCET, NCET, NATA, JEE, CUET, CAT**), ఇతర గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షల ద్వారా కూడా ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. అర్హత పరీక్షలో చూపిన ప్రతిభ, పనితీరు ఆధారంగా, విద్యార్థులు ట్యూషన్ ఫీజు, ఆహారం, వసతిలో వంద శాతం వరకు ఉపకార వేతనాలను (స్కాలర్ షిప్) పొందవచ్చని పేర్కొన్నారు. విశ్వ విద్యాలయం నిర్వహించే జాతీయ–స్థాయి ప్రవేశ పరీక్ష (గాట్–2026) జూన్ 28న దేశ వ్యాప్తంగా ఆన్ లైన్ విధానంలో జరగనుందని, దానికి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జూన్ 26న అని వెల్లడించారు. గీతం, హైదరాబాద్ ప్రాంగణం తన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, బిజినెస్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఆర్కిటెక్చర్, ఫార్మసీ, పబ్లిక్ పాలసీ, కొత్తగా స్థాపించిన స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ద్వారా వివిధ కోర్సులను అందిస్తోందన్నారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, బయోటెక్నాలజీ, ఎంటర్ ప్రెన్యూర్ షిప్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, సైకాలజీ, ఎకనామిక్స్, మీడియా స్టడీస్, టీచర్ ఎడ్యుకేషన్ వంటి పలు అభివృద్ధి చెందుతున్న రంగాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించినట్టు తెలియజేశారు. గీతం హైదరాబాద్, 350కి పైగా ప్రముఖ నియామక సంస్థలతో బలమైన సంబంధాలను కొనసాగిస్తూ, విభిన్న రంగాలలో ఉద్యోగ అవకాశాలను అందిస్తోందన్నారు. గీతం హైదరాబాదు పరివర్తనాత్మక విద్య వ్యక్తులను అర్థవంతమైన వృత్తిని నిర్మించుకోవడానికి, సమాజానికి దోహదపడటానికి శక్తినిస్తుందని తాము విశ్వసిస్తున్నట్టు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు తెలిపారు. స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను ప్రారంభించడం, రోబోటిక్స్, ఏఐ, వ్యవస్థాపకత, జీవశాస్త్రాలు, ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాలలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం వంటివి, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలనే గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు. లిబరల్ ఎడ్యుకేషన్ ఫ్రేమ్ వర్క్, బహుళ–విషయాల అభ్యాస వాతావరణం ద్వారా, విద్యార్థులు వారి ఆసక్తులను అన్వేషించడానికి, విమర్శనాత్మక నైపుణ్యాలను పెంపొం దించు కోవడానికి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నిపుణులుగా, ఆవిష్కర్తలుగా, నాయకులుగా ఎదగడానికి తాము అవకాశాలను కల్పిస్తున్నట్టు ఒకింత గర్వంగా వెల్లడించారు. ఇతర వివరాల కోసం **www.gitam.edu**ను సందర్శించాలని సూచించారు.

## నూతన ఎస్సైగా జినత్ కుమార్‌ను కలిసి శుభాకాంక్షలను తెలిపిన జూలూరుపాడు మండల ప్రెస్ క్లబ్ టీం




**జూలూరుపాడు : జూన్ 17 ( తెలంగాణ వాణి ప్రతినిధి):**
మండలంలో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జీనత్ కుమార్ ను ఈరోజు జూలూరుపాడు మండల ప్రెస్ క్లబ్ టీం స్థానిక పీ ఎస్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, స్వీట్ తినిపించి శుభాకాంక్షల ను తెలియజేశారు .ఈ సందర్భంగా ఎస్సై జీనత్ కుమార్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వీరు నాయక్, ఉపాధ్యక్షుడు కంచ పోగు నరసింహారావు, కార్యదర్శి బురం రమేష్ ,ప్రధాన కార్యదర్శి దారావత్ రాము, కోశాధికారి మందా లక్ష్మణ్ , గౌరవ సభ్యుడు భూక్య రమేష్ పాల్గొన్నారు.



## జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**నాగిరెడ్డిపేట మండలం జూన్ 17:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో బుధవారం రోజున విద్యార్థులకు గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాల పంపిణీ చేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... విద్యార్థులు పాఠ్య పుస్తకాలను సద్వినియోగం చేసుకొని విద్యలో ఉన్నత శిఖరాలకు తోడ్పడే విద్యను నేర్చుకోవాలని అలాగే మంచి ఫలితాలతో కళాశాల పేరును నిలబెట్టాలని కోరారు . అనంతరం విద్యార్థులతో సిబ్బందితో కలిసి ఒక ఫోటో తీసుకున్నారు . ఇట్టి కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ నరేందర్ , అధ్యాపకులు వినోద, రాజశేఖర్ ,గౌతమి, రాధ, షహీన్ ,అశోక్ , అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాల పి డి సబత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు .

## నకిలీ విత్తనాల విక్రేతపై పీడీ యాక్ట్ అమలు

**-రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు: రామగుండం సీపీ**




**మంచిర్యాల, జూన్ 17 (తెలంగాణ వాణి):**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాల అక్రమ వ్యాపారంపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. మంచిర్యాల జిల్లా తాండూర్, భీమారం తదితర ప్రాంతాలకు నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన వూస సుబ్బారావుపై బుధవారం పీడీ యాక్ట్ చట్టం అమలు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.నిందితుడు ఏజెంట్ల ద్వారా పలు మండలాల్లో నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడుతున్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. గతంలో కూడా నిందితుడిపై పలు కేసులు నమోదయ్యాయని, పీడీ చట్టం అమలైన తర్వాత కూడా నేరాలకు పాల్పడినట్లు వెల్లడించారు. తాండూర్ సీఐ దేవయ్య, ఎస్ఐ ప్రసాద్ నిందితుడికి పీడీ ఉత్తర్వులు అందజేసి చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు. నకిలీ విత్తనాల వ్యాపారులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని, రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని సీపీ హెచ్చరించారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు సమర్థవంతమైన చర్యలు అవసరం: డీఎంహెచ్‌వో



**భద్రాద్రి బ్యూరో, జూన్ 17 (తెలంగాణ వాణి)**
జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని డీఎంహెచ్‌వో డా. తుకారాం రాథోడ్ అధికారులను ఆదేశించారు. కుష్టు అనుమానితులను త్వరగా గుర్తించి పరీక్షలు నిర్వహించి, నిర్ధారణైన వారికి వెంటనే ఎండీటీ చికిత్స అందించాలని సూచించారు. వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఉచిత చికిత్స, వైకల్య నివారణ చర్యలపై ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అలాగే మూఢనమ్మకాల నిర్మూలనకు చర్యలు తీసుకుని, రికార్డులు, నివేదికలను సకాలంలో నవీకరిస్తూ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఉద్యోగుల చట్టపరమైన హక్కులపై అవగాహన కార్యక్రమం

**పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి**




**వనపర్తి : జూన్ 17, (తెలంగాణ వాణి ప్రతినిధి ):**
హైదరాబాద్‌లో విజయవంతంగా నిర్వహించిన ఎఐపిసి-టుగెదర్ ఫర్ టెక్ లైవ్స్ లిసనింగ్ సర్కిల్ జూన్ 14న నిర్వహించిన ఎఐపిసి ఐటీడ ఐటీఈఎస్ విభాగం యొక్క "టుగెదర్ ఫర్ టెక్ లైవ్స్ లిసనింగ్ సర్కిల్‌లో సుమారు 30 మంది ఐటీ నిపుణులు పాల్గొని ఉద్యోగాల కోతలు, ఉద్యోగ భద్రత, ఉద్యోగుల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి చట్ట పరమైన అవగాహన వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఐటీడ ఐటీఈఎస్ విభాగం రాష్ట్ర అధిపతి నితిజ్ఞ హర్కారా నాయకత్వం వహించగా, రాజ్ సిరిసిల్ల సమన్వయం చేశారు. పదవీ విరమణ పొందిన జిల్లా న్యాయమూర్తి, న్యాయవాది నెరెళ్ల మాల్యాద్రి ఉద్యోగుల హక్కులు, చట్టపరమైన అవగాహన, వృత్తి స్థిరత్వంపై విలువైన సూచనలు అందించారు. డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఉద్యోగుల సంక్షేమం, విధాన రూపకల్పనలో భాగస్వామ్యంపై దృష్టి సారించగా, శశాంక్ పసుపులేటి నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత, నిపుణుల కోసం ఎంఎస్ఎంఈ అవకాశాల ప్రాముఖ్యతను వివరించారు. తెలంగాణ ఐటీ ఉద్యోగుల కోసం బలమైన సహాయక వ్యవస్థలు, చట్టపరమైన మార్గదర్శకత్వం, నిరంతర నైపుణ్యాభివృద్ధి అవసరాన్ని గురించి చెబుతూ కార్యక్రమం ముగిసింది.

## మూలమలుపు వద్ద బోర్వెల్ బండి బోల్తా

**డ్రైవర్‌కు తీవ్ర గాయాలు**



**టేకులపల్లి, జూన్ 17 (తెలంగాణ వాణి)**
రోళ్లపాడు గ్రామం నుంచి బిలియాతండ వైపు వెళ్తున్న బోర్వెల్ బండి మార్గమధ్యంలోని ప్రమాదకర మూలమలుపు వద్ద అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో బోర్వెల్ బండి డ్రైవర్ రాజు (35) తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల కథనం ప్రకారం,బోర్వెల్ బండి వేగంగా వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న పొలాల్లోకి వెళ్లి బోల్తా పడింది. ప్రమాదంలో డ్రైవర్ రాజుకు తొడ ఎముక విరగడంతో పాటు ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. అధిక రక్తస్రావం కావడంతో స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న టేకులపల్లి 108 అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని బాధితుడికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి,ఇల్లందుకు తరలించారు. ప్రమాద సమయంలో స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొని బాధితుడిని అంబులెన్స్‌లోకి తరలించేందుకు సహకరించారు. ప్రస్తుతం బాధితుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ఈ సహాయక చర్యల్లో ఈఎంటీ అశోక్, పైలట్ నాగేశ్వరరావు కీలకంగా వ్యవహరించారు. ప్రమాదానికి గల కారణాలపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



## రాబోయే కాలంలో ఇంకా ఉన్నత స్థానానికి వెళ్లాలి

**రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ బచ్చురామ్ కు సన్మానం**




**వనపర్తి: జూన్ 17, (తెలంగాణ వాణి ప్రతినిధి ):**
వనపర్తి ఆణిముత్యం ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు బచ్చురామ్ కు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ ఇవ్వడం జరిగింది. తెలంగాణ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులైన బచ్చురాము కి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. వనపర్తి బచ్చురాముకు ఆర్యవైశ్య రాజకీయ కమిటీ వైసచైర్మన్ ఇవ్వడం సంతోషకరమ్ వనపర్తి ఆర్యవైశ్య ముద్దుబిడ్డైనా ఆణిముత్యం బచ్చురాము వనపర్తికి చేసిన ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. ఆర్టీసీ బస్టాండ్ లో మహిళలకు ఉచిత టాయిలెట్స్ కట్టించడంలో ఎంతో కృషి ఆర్టీసీ చైర్మన్కు ఆర్టీసీ డిపో మేనేజర్ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఆర్టీసీ బస్టాండ్ లో కట్టించడం జరిగింది. పట్టణ ఆర్యవైశ్యులకు ప్రజలకు ఎంతో సేవ చేయడం జరిగింది. గతంలో పీఎం విశ్వకర్మ వేల మందికి కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇప్పించడం జరిగింది. మరి అదేవిధంగా పిలిస్తే పలికే బచ్చురాము కి ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం వల్ల డాక్టరేట్ అవార్డు రావడం జరిగింది. బచ్చురాము సంతోషంగా ఇంకా ప్రజలకు సేవ చేయాలని బిజెపిని బలోపేతం చేయాలని, రాబోయే కాలంలో ఇంకా ఉన్నత స్థానానికి వెళ్లాలని భారతీయ అంతా పార్టీని బలోపేతం చేయాలని ప్రజలకు ఇంకా సేవలు చేయాలని మీ సేవలు వనపర్తికి ఎంతో చాలా అవసరమని తెలిపి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్, మాజీ అధ్యక్షుడు మండల వెంకటేష్ పాల్గొనడం జరిగింది.

# రైతులకు ఇంటి నుంచే యూరియా బుకింగ్ సౌకర్యం : కలెక్టర్ అంకిత్

**ప్రతి రైతుకు తగినంత ఎరువులే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**ఇల్లందు, జూన్ 17 (తెలంగాణ వాణి)**
రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను సులభంగా బుక్ చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి మండలంలోని బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ అవసరాల కోసం సుమారు 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని, ప్రస్తుతం 15 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులకు అవసరమైన మేరకు యూరియా సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. యూరియాను అధికంగా వినియోగించడం వల్ల భూసార నాణ్యత దెబ్బతింటుందని, భవిష్యత్తులో మరింత ఎరువులు వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. రైతులు వ్యవసాయ శాఖ సూచించే శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ సమతుల్య ఎరువుల వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు.
ఈ ఏడాది జిల్లాలో రికార్డు స్థాయిలో మొక్కజొన్న సాగు జరిగిందని, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు పంటల వైవిధ్యీకరణ, పంట మార్పిడి విధానాలను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. టేకులపల్లి మండలంలో ఐదు రైతు వేదికల ద్వారా యూరియా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1800-123-7157 సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ప్రతి రైతుకు తగినంత ఎరువులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గత సీజన్‌లో రికార్డు స్థాయిలో మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ కూడా అందులో భాగమేనన్నారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. అనంతరం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకున్న రైతులకు కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కోరం కనకయ్య యూరియా బస్తాలను అందజేశారు.



**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన**

టేకులపల్లి పర్యటనలో భాగంగా ఏ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. లబ్ధిదారురాలు ధారావత్ చుక్కి, ఆమె భర్త టిక్లీ నిర్మిస్తున్న ఇంటిని సందర్శించి పనుల పురోగతి, నిధుల విడుదలపై వివరాలు తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరగా గృహ ప్రవేశం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్కినేని సురేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, సర్పంచ్ బోడ బాలు, కొత్తగూడెం ఆర్‌డీఓ మధు, సహకార శాఖ అధికారి శ్రీనివాస్, వ్యవసాయశాఖ అధికారి బాబురావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసం నూతన మొబైల్ యాప్ ప్రారంభం

**టేకులపల్లి, జూన్ 17 (తెలంగాణ వాణి)**
రైతులకు యూరియా అందుబాటును మరింత సులభతరం చేసేందుకు మరియు ఎరువుల పంపిణీలో పారదర్శకతను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన నూతన మొబైల్ యాప్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, టేకులపల్లి మండలంలోని బేతంపూడి సొసైటీ కార్యాలయంలో బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరై యాప్‌ను అధికారికంగా ప్రారంభించడంతో పాటు రైతులకు నేరుగా యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య,కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ గతంలో ఎదురైన ఎరువుల కొరత అపోహలను,పంపిణీ సమస్యలను అధిగమించడానికి ఈ యాప్ ఉపయోగపడుతుంది. రైతులు తమ యూరియా అవసరాలను ముందుగానే ఇందులో నమోదు (బుక్) చేసుకోవచ్చు. ప్రతి 15 రోజులకు ఒకసారి యూరియా కేటాయింపులు,లభ్యత వివరాలను రైతులకు ముందుగానే తెలియజేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. స్మార్ట్‌ఫోన్ వాడకం రాని రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించాలని,మొబైల్ సిగ్నల్ సమస్యలు ఉన్న బర్లగూడెం,రోళ్లపాడు వంటి గ్రామాల్లోని రైతుల కోసం ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా యూరియా అందేలా చూడాలని స్పష్టం చేశారు. రైతులు అవసరానికి మించి నిల్వ చేయవద్దని,రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి,నేల సారాన్ని కాపాడేలా అంతర పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు. టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా నూతన సాంకేతికతను తీసుకురావడం హర్షణీయమన్నారు .బేతంపూడి సొసైటీ పరిధిలోని రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడటంలో ఈ యాప్ ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత రైతులకు స్మార్ట్‌ఫోన్ వాడకంపై అవగాహన కల్పించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని,సిగ్నల్ లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయాల ద్వారా ఎరువులు సకాలంలో అందేలా చూడాలని కోరారు. ఈ ప్రక్రియలో స్థానిక ప్రజాప్రతినిధులుగా తాము ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. అనంతరం యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకున్న రైతులకు జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే చేతుల మీదుగా యూరియా బస్తాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు,బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్కినేని శ్యామ్,జిల్లా నోడల్ అధికారి విద్యాచందన,ఆర్డిఓ మధు,జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు,వ్యవసాయ ఏడీ లాల్ సింగ్,జిల్లా వ్యవసాయ సహాయ అధికారి శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యుడు ఖాదర్ బాబు,వివిధ గ్రామాల సర్పంచులు,సొసైటీ డైరెక్టర్లు,వ్యవసాయ శాఖ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.





# దత్తాత్రేయ కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**

**హసన్ పర్తి జూన్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని దత్తాత్రేయ కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో చేపట్టనున్న పైప్‌లైన్ నిర్మాణ పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, ప్రజలకు స్వచ్ఛమైన, నాణ్యమైన తాగునీటిని అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాలు, కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందనితెలిపారు. దత్తాత్రేయ కాలనీ ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పైప్‌లైన్ నిర్మాణం ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా అందుబాటులోకి వస్తుందని అన్నారు. పైప్‌లైన్ పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈకార్యక్రమంలో పింగళి వెంకట్రాం నరసింహారెడ్డి, స్థానిక సర్పంచ్ తాళ్ల పెల్లి కుమారస్వామి, 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ ,హసన్ పర్తి మండల సర్పంచ్ లు పోరం అధ్యక్షులు రాకేష్ రెడ్డి, హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఎం పీ ఓ కరుణాకర్ రెడ్డి, సందరాజు సంతోష్, తిరుపతి, వీసం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గౌరవప్రదమైన జీవితానికి.. మా ఇందిరమ్మ ఇల్లు నిదర్శనం

**చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**

**చౌటుప్పల్ ,జూన్ 17 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో చెన్నోజు మదనాచారి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లులను బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు, కో ఆప్షన్ నెంబర్ పస్తం గంగరాములు, కాసోజు గోవర్ధన చారి,మాదాని గోపాల్, పెద్దగోని రమేష్ గౌడ్, వీరమల సత్తయ్య, ఎస్కే యూసుఫ్, గణేష్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు సింగు నర్సింహా రావు**

**కొత్తగూడెం, జూన్ 17 (తెలంగాణ వాణి)**
కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు సింగు నర్సింహా రావు డిమాండ్ చేశారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై మండిపడ్డారు. విద్యుత్ సవరణ బిల్లును, న్యూక్లియర్ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే పునరుద్ధరించాలని కోరారు. 100 శాతం ఫారన్ డిస్ఇన్వెస్ట్‌మెంట్ ఇన్సూరెన్స్ చట్టాలను, వికసిత్ భారత్ శిక్షా అభియాన్ బిల్లును 2025ను పూర్తిగా ఉపసంహరించుకోవాలని హితవు పలికారు. దేశంలో లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రైవేటీకరణ చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఎన్‌హెచ్ఎం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, తగిన వేతనాలు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ అనునిత్యం పోరాడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, గౌనె మని, విజయలక్ష్మి, నేరెళ్ల రమేష్, భూక్యా శ్రీనివాస్, జక్కుల రాములు, మల్లికార్జున్ రావు, నజీర్ అహ్మద్, నిర్మల, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ శివపంచాయతన సహిత నవగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి ప్రముఖులను ఆహ్వానిస్తున్న కొల్లూరి భరత్

**తెల్లాపూర్ జూన్ 18 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జూన్ 18 న తెల్లాపూర్‌లో నిర్వహించనున్న శ్రీ శివపంచాయతన సహిత నవగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం విజయవంతం చేసేందుకు తెల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు /మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ విస్తృతంగా ఆహ్వాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్ లను మర్యాదపూర్వకంగా కలిసి మహోత్సవానికి హాజరుకావాలని ఆహ్వానించారు. మహోత్సవ విశిష్టతను వారికి వివరించిన కొల్లూరి భరత్, భక్తులతో కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే మహోత్సవ ఏర్పాట్లను స్వయంగా పరిశీలిస్తూ, అన్ని ఏర్పాట్లు భక్తులకు అనుకూలంగా ఉండేలా నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ ఆధ్యాత్మిక వేడుకకు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కొల్లూరి భరత్ విజ్ఞప్తి చేశారు.

## ఆదర్శ పాఠశాల, కళాశాలలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**-ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ శివ స్వరూపా రాణి**




**చౌటుప్పల్, జూన్ 17 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
యాదాద్రి జిల్లా చౌటుప్పల్ లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో 2026 - 27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ,ఏసీఈ గ్రూపులలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బుధవారం ప్రిన్సిపాల్ శివ స్వరూప రాణి పత్రికకు ఇచ్చిన ఓ ప్రకటన ద్వారా తెలిపారు. అర్హులైన స్థానిక విద్యార్థులు ఈనెల 22 లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ ఒక ప్రకటన లో తెలిపారు.

## తక్షణమే యూరియా యాప్‌ను తొలగించాలి : బీఆర్ఎస్ శ్రేణులు



రైతులకు ఇబ్బందిగా మారిన యూరియా యాప్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో గంట పాటు భారీ ధర్నా నిర్వహించారు. మండల కేంద్రంలోని సినిమా టాకీస్ చౌరస్తాలో బైఠాయించి ఆందోళనకు దిగడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ పోవాలి... యూరియా కావాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ ఎవరైనా అక్కడికి వచ్చి కొరత లేకుండా యూరియా సరఫరా చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చే వరకు అక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. ఆందోళనకారులను నచ్చజెప్పి ధర్నాను విరమింపజేసే ప్రయత్నం పోలీసులు చేసినప్పటికీ, యూరియా యాప్‌ను తొలగిస్తామని హామీ ఇచ్చేంత వరకు ఆందోళనను విరమించే ప్రసక్తే లేదని వారు తేల్చిచెప్పారు. దీంతో పోలీసులు కొంతసేపు మౌనం పాటించాల్సి వచ్చింది. ధర్నా ప్రారంభమైన గంట తర్వాత ఏడీఏ అపర్ణ, భిక్కనూరు వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు ఆందోళన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఓ రైతు మాట్లాడుతూ, నాకు స్మార్ట్‌ఫోన్ వాడడం రాదు. యాప్ అంటే ఏంటో కూడా తెలియదు. నా దగ్గర ఉన్న సాధారణ ఫోన్‌తో యూరియా బుక్ చేసుకోగలనా అంటూ వ్యవసాయ శాఖ అధికారులను నిలదీశారు. 4,002 బస్తాల యూరియా ఉందని చెబుతున్నారు. బుక్ చేసుకోవడానికి యాప్ ఓపెన్ చేస్తే రెండు, మూడు నిమిషాల్లోనే 'నిల్' అని చూపిస్తోంది. ఇది ఎలా సాధ్యం అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే తక్షణమే ఈ యాప్‌ను రద్దు చేసి, గతంలో అమలు చేసిన పాత విధానంలోనే యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు ఆందోళనకారులకు హామీ ఇవ్వడంతో బీఆర్ఎస్ శ్రేణులు ధర్నాను విరమించారు.

## 14 ఏళ్ల క్రితం మూతపడిన ప్రభుత్వ పాఠశాల.. పునఃప్రారంభించిన ఎమ్మెల్యే

ధర్మసాగర్: మండలంలోని నర్సింగరావుపల్లి గ్రామంలో 14 సంవత్సరాల క్రితం మూతపడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభోత్సవం, అలాగే ప్రీ-ప్రైమరీ పాఠశాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాలను పునఃప్రారంభించారు. అనంతరం నర్సింగరావుపల్లి గ్రామంలో




నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. తర్వాత విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, 14 సంవత్సరాల క్రితం మూతపడిన మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఎక్కడా కూడా ప్రభుత్వ పాఠశాలలు మూతపడకూడదనే ఉద్దేశంతో విద్యాశాఖ అధికారులతో మాట్లాడి, వెంటనే పాఠశాలను పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.విద్యాశాఖ అధికారులు, గ్రామ ప్రజల సంకల్పం వల్లే ఈ రోజు పాఠశాలను పునఃప్రారంభించగలిగామని తెలిపారు. ప్రాథమిక పాఠశాలతో పాటు ప్రీ-ప్రైమరీ పాఠశాలను కూడా ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. ఈ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ నుంచి 5వ తరగతి వరకు పూర్తిగా ఇంగ్లీష్ మీడియంలోనే బోధన ఉంటుందని చెప్పారు. నర్సింగరావుపల్లి ప్రాథమిక పాఠశాలకు అవసరమైన అన్ని వసతులు కల్పించే బాధ్యత తనదేనని, అలాగే గ్రామ ప్రజలు తమ పిల్లలను 5వ తరగతి వరకు ఇతర పాఠశాలలకు పంపకుండా ఈ పాఠశాలలోనే చదివించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు పాఠశాలను తమ సొంత ఇల్లులా భావించి పనిచేయాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యాబోధనపై పూర్తి నమ్మకం కలిగేలా ఉపాధ్యాయుల పనితీరు ఉండాలని అన్నారు. ఈ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తానని, విద్యార్థులకు ఆటవస్తువులు కూడా అందజేస్తానని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో వసతుల కొరత లేదా ఉపాధ్యాయుల లేమితో ఒక్క ప్రభుత్వ పాఠశాల కూడా మూతపడేందుకు అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. త్వరలోనే నారాయణగిరిలో తెలంగాణ మోడల్ స్కూల్ ప్రారంభం కానుందని తెలిపారు. అలాగే రూ.200 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. అదనంగా క్రీడా పాఠశాల, క్రికెట్ స్టేడియం కూడా మంజూరయ్యాయని వెల్లడించారు. విద్యారంగ అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శిభారాణి కుమారస్వామి, డీఈవో, ఎంఈవో, తహసీల్దార్, ఎంపీడీవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రణాళికతో ఖరీఫ్‌కు సన్నద్ధం కావాలి

- **లాభదాయక పంటల సాగులో రైతులను ప్రోత్సహించాలి**
- **వ్యవసాయ అనుబంధ రంగాల పురోగతిపై కలెక్టర్ సమీక్ష**

**కరీంనగర్:జూన్ 17 (తెలంగాణ వాణి ప్రతినిది)**
సాంకేతికత,ముందస్తు ప్రణాళికలతో వానాకాలం వ్యవసాయానికి సిద్ధం కావా లని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. వ్యవసాయం,దాని అను బంధ రంగాలైన పశుసంవ ర్ధక,మత్స్య,ఉద్యానవన శాఖల ప్రస్తుత పరిస్థితి, రాబోయే ఖరీఫ్ సీజన్ సన్నద్ధతపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల సవాళ్లను తట్టుకుం టూ,రైతుల పెట్టుబడి ఖర్చు లను తగ్గించి,నికర ఆదాయా న్ని పెంచడమే లక్ష్యంగా అధికారులు సరైన ప్రణాళిక రూపొందించాలని ఆదేశిం చారు.ఎల్ నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోద య్యే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహిం చాలని అన్నారు. తృణధాన్యాలు,నూనెగింజ లు,పత్తి సాగు పెరిగేలా చూడాలని తెలిపారు.మొక్క జొన్న పంట ఎక్కువగా




వస్తున్నందున ఆ పంటతో తయారయ్యే ఉత్పత్తి పరిశ్రమలు ఏర్పాటును జిల్లాలో ప్రోత్సహించాలని అన్నారు.నాణ్యత గల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాల ని,రైతులకు వాతావరణ అంచనాలు తెలియజేయా లని,యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ పై అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. వ్యవసాయేతర రంగాల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు,రాయితీ పథకాలపై రైతులకు గ్రామాల వారిగా అవగాహన కల్పించా లని తెలిపారు. ఉద్యానవన శాఖ అందిస్తున్న పథకాలను వివరించే వాల్ పోస్టర్లు ముద్రించి రైతు వేదికల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నా రు.పండ్ల తోటలు,పూల తోటలు,ఆయిల్ సాగు చేస్తూ లాభాలు గడిస్తున్న రైతుల విజయ గాధలను,గ్రామాల్లో వివరించడం ద్వారా వారు సైతం పంటలు సాగు చేసేం దుకు ముందుకు వస్తారని పేర్కొన్నారు.చేప పిల్లల విత్తనాల విడుదల సకాలంలో జరిగేలా ఇప్పటినుండే సన్నద్ధం కావాలని తెలిపారు. పశు సంపద అభివృద్ధిపై దృష్టి పెట్టాలని,పశువుల ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యా లు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి,ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి విజయభారతి,పశు సంవర్ధక శాఖ అధికారి లింగారెడ్డి, ఆత్మ పిడి చత్రు నాయక్, మార్క్ఫెడ్ డిఎం గౌరీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన కమలం కార్యకర్తలు

**అధికారం కోసమే బీజేపీ మత రాజకీయాలు**

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

మానకొండూర్/తిమ్మాపూర్: జూన్ 17 (తెలంగాణ వాణి) మాన కొండూర్ మండలం లింగా పూర్ గ్రామానికి చెందిన సుమారు 40 మంది బీజేపీ కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్ఎండీ కాలనీలోని ప్రజా భవన్‌లో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ లో చేరిన ప్రముఖుల్లో పిట్టల కృష్ణ,శీలం సంతోష్, అడప సాగర్,జెట్టి శంకర్, గాలిపెల్లి గణేష్,పిట్టల రాజు,గంధం కనకరాజు, ముత్యం అజయ్,శీలం సతీష్,తాళ్ల సాయి,పవన్, లక్ష్మినారాయణ గుర్రాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం పారదర్శకంగా పాలన సాగి స్తోందని పేర్కొన్నారు.రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ మత విద్వేషాలు



రెచ్చగొడుత న్నదని,అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేం దుకు కమలనాథులు ఎప్పటి కప్పుడు మత రాజకీయాల ను ప్రోత్సహిస్తుంటారని ఆరోపించారు.దేశ ప్రజలు ఇప్పుడు బీజేపీ తీరును పూర్తిగా అర్థం చేసుకున్నా రని,అభివృద్ధి,సంక్షేమం,సా మాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీనే ప్రత్యామ్నా యంగా భావిస్తున్నారని తెలిపారు.రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయక త్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా మరింత బలోపేత మవుతోందని, తెలంగాణలో కూడా పార్టీకి రోజురోజుకు ప్రజా దరణ పెరుగుతోందన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,రైతుల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం కాంగ్రెస్



ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు కాంగ్రెస్‌లో తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని డాక్టర్ కవ్వంపల్లి హామీ ఇచ్చారు.పార్టీ బలోపేతానికి కృషి చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మానకొం దూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి,మానకొండూర్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, లింగాపూర్ గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు తాళ్ల సంపత్, ఉప సర్పంచ్ వెంకటేశ్,పార్టీ నాయకులు రాజయ్య, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం

**ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**

**కొత్తగూడెం సింగరేణి, జూన్ 17 (తెలంగాణ వాణి)**
సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సీఓఏ క్లబ్‌లో జరిగిన 20వ ఏరియా స్థాయి త్రైపాక్షిక సేఫ్టీ రివ్యూ సమావేశంలో ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం, కార్పొరేట్, సత్తుపల్లి, ఇల్లందు ఏరియాల అధికారులు, మైనింగ్ ఇన్స్పెక్టర్లు, సింగరేణి డైరెక్టర్లు, జీఎంలు, హెచ్‌ఓడీలు, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండి రజాక్ మాట్లాడుతూ భద్రతా ప్రమాణాల అమలు, కార్మికుల సంక్షేమం, పనిస్థలాల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. భద్రతపై అవగాహన పెంచి సమన్వయంతో పనిచేయడం అవసరమని, కార్మికుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. కొత్తగా ఏర్పడ్డ ఏరియా వర్క్‌షాప్ పంపు సెక్షన్, మిషన్ షాప్, ఎలక్ట్రికల్ ఇండోర్‌లలో ఈఓటీ క్రేన్లు ఏర్పాటు చేయాలని, రామవరం నుంచి గౌతమ్‌పూర్ వరకు ఏరియా విస్తరించినందున కొత్త ఎలక్ట్రికల్ ఏరియల్ టవర్ వ్యాగన్, ఫోర్క్ లిఫ్టర్, లేటెస్ట్ మోడల్ స్లింగ్స్ సమకూర్చాలని కోరారు. మైన్ల లాభనష్టాలతో సంబంధం లేకుండా సేఫ్టీ వస్తువులపై బడ్జెట్ పెంచాలని, సెల్ఫ్ రెస్క్యూ పరికరాలతో పాటు గ్యాస్ చెకింగ్‌లో సేఫ్టీ గ్లాస్, లైట్ ఏర్పాటు చేయాలని




సూచించారు. ప్రతి మైన్, ఓసీ, డిపార్ట్‌మెంట్‌లో మ్యాన్‌పవర్‌తో పాటు సూపర్‌వైజర్లు, మైనింగ్ స్టాఫ్, టెక్నీషియన్లు, ఫోర్‌మెన్ల కొరత ఉందని, మ్యాన్‌పవర్ తగ్గింపు విధివిధానాలు తెలపాలని డిమాండ్ చేశారు. పీవీకే మైన్స్ బోర్‌హోల్స్‌కు రోడ్డు సౌకర్యం లేక వర్షాకాలంలో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, ఫెన్సింగ్‌తో పాటు వాహన సౌకర్యం కల్పించాలన్నారు. ఎంప్యానెల్ హాస్పి టళ్లలో సరైన వైద్యం అందడం లేదని, యూనియన్, యాజ మాన్యం కలిసి కమిటీ వేసి సమీక్షించాలని కోరారు. సౌదా ప్రైవేట్ కంపెనీ వాహనాలకు ఫిట్‌నెస్ లేదని, ఇటీవల వాల్వో ఫైర్, వాటర్ ట్యాంకర్ బోల్తా, ఎలక్ట్రికల్ పోల్‌ను ఢీకొట్టడం వంటి ప్రమాదాలు




జరిగాయని, ఆ సంస్థపై చర్యలు తీసుకోవాలన్నారు. కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలకు కూడా మెడికల్ సౌకర్యం కల్పించాలని, ప్రతి ఒక్కరికీ ఫస్ట్ ఎయిడ్ రెస్క్యూ ట్రెనింగ్ ఇవ్వాలని సూచించారు. సోలార్ ప్లాంట్ ప్రైవేట్ వారి చేతిలో ఉందని, సింగరేణి మ్యాన్‌పవర్, టెక్నీషియన్లు, జూనియర్ అసిస్టెంట్లు, జనరల్ అసిస్టెంట్లను నియమిస్తే సంస్థ అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు, వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు సింగు నర్సింహా రావు**

**కొత్తగూడెం, జూన్ 17 (తెలంగాణ వాణి)**
కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు సింగు నర్సింహా రావు డిమాండ్ చేశారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై మండిపడ్డారు. విద్యుత్ సవరణ బిల్లును, న్యూక్లియర్ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు.



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే పునరుద్ధరించాలని కోరారు. 100 శాతం ఫారన్ డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ ఇన్సూరెన్స్ చట్టాలను, వికసిత్ భారత్ శిక్షా అభియాన్ బిల్లును 2025ను పూర్తిగా ఉపసంహరించుకోవాలని హితవు పలికారు. దేశంలో లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రైవేటీకరణ చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఎన్‌హెచ్‌ఎం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, తగిన వేతనాలు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ అనునిత్యం పోరాడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, గౌనె మని, విజయలక్ష్మి, నేరెళ్ల రమేష్, భూక్యా శ్రీనివాస్, జక్కుల రాములు, మల్లికార్జున్ రావు, నజీర్ అహ్మద్, నిర్మల, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ మండల "సర్" ప్రత్యేక సమగ్ర సర్వే సదస్సులో పాల్గొన్న డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ, జూన్ 17 (తెలంగాణ వాణి)**
మండలంలోని బూత్ లెవల్ ఏజెంట్స్( బి ఎల్ ఎ)లకు సర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రత్యేక సమగ్ర సర్వే సదస్సు కార్యక్రమంలో పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాల్వంచ పాత ఆర్.డి.ఓ. సమావేశ మందిరంలో పాల్వంచ తహసిల్దార్ దారా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సదస్సులో అన్ని పార్టీల బిఎల్ఎ లు బి ఎల్ ఓ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేయించు కోవాలన్నారు. 2002 సంవత్సరంలో ఎస్. ఐ. ఆర్. ప్రక్రియ జరిగిందని ఆ జాబితా ప్రకారం మ్యాపింగ్ చేపట్టి అనర్హులను తొలగిస్తారన్నారు.ప్రతి బి యల్ ఏ కూడా బి ఎల్ ఓ లతో పాటు ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు జరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చూడాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, బి ఎల్ ఓలు అన్ని పార్టీల బి ఎల్ ఎ లు, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న గౌడ్, గంగిరెడ్డి భువన సురేందర్ రెడ్డి, వై వెంకటేశ్వరరావు,(వై .వి) బూసి శ్రీను, గంధం నరసింహారావు, ఆదెపు వెంకటరామయ్య, అజ్మీర రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖంపై ఈ లక్షణాలు కనిపిస్తే ఫ్యాటీ లివర్ ఉన్నట్లే



కాలేయం మొత్తం బరువులో 5 నుంచి 10 శాతం కొవ్వు పెరిగితే దానిని ఫ్యాటీ లివర్ డిసీజ్ అంటారు. ఈ సమస్యని మొదట్లోనే గుర్తించడం చాలా ముఖ్యం. లేదంటే లక్షణాలు పెరిగి లివర్ ఫెయిల్ అయ్యే అవకాశం ఉంది. అయితే, మొదట్లో లక్షణాలు కనిపించవు. సమస్య ఉందో లేదో కొన్నిసార్లు మనం ముఖాన్ని చూసి చెప్పొచ్చు. ఈ లక్షణాలన్నీ మిగతా సమస్య లక్షణాల్లానే ఉంటాయి. అలా అని నిర్లక్ష్యం చేస్తే లివర్ ఫెయిల్ అవకాశం ఉంటుంది. అందుకే, ముందుగానే అలర్ట్ అవ్వండి. ఈ లక్షణాల గురించి న్యూట్రిషనిస్ట్ కృష్ణవేణి క్లియర్‌గా చెబుతున్నారు. ముఖంతో పాటు బాడీలో కనిపించే కొన్ని లక్షణాలను చూసి కూడా సమస్యని ఇట్టే కనిపెట్టొచ్చు. అలాంటి లక్షణాలు ఏంటి, సమస్య రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వచ్చాక తగ్గేందుకు ఏం చేయాలి? ఇలాంటి అన్నీ వివరాలు తెలుసుకోండి. సాధారణంగా ఏదైనా సమస్య ఉంటే ముఖం డల్‌గా కనిపిస్తుంది. స్కిన్ గ్లో తగ్గుతుంది. ఏదో పాలిపోయినట్లుగా రంగు తగ్గినట్లుగా, నీరసంగా ఉంటుంది. ఇలా ఉంటే మనం ముందుగానే అలర్ట్ అవ్వాలి. వీటితో పాటు మన బాడీలో కొన్ని లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఫ్యాటీ లివర్ సమస్య ఉంటే ముఖం వాపుగా ఉంటుంది. ముఖంలో నీరంతా చేరి వాచినట్లుగా ఉంటుంది. ఇంతకు ముందు లక్షణానికి, దీనికి కాస్తా తేడా ఉన్నప్పటికీ రెండు కూడా ఫ్యాటీ లివర్ ఉందని సూచించే లక్షణాలే. ముఖం ఉన్న రంగు కంటే డిఫరెంట్‌గా కనిపిస్తుంది. పసుపు రంగులో కనిపిస్తుంది. ఫ్యాటీ లివర్ సమస్య ఉంటే ముఖమంతా వాపు,ఉబ్బినట్లుగా ఉండడమే కాకుండా రంగు కూడా మారుతుంది. కళ్ళ చుట్టూ కూడా డార్క్ సర్కిల్స్ వస్తాయి. ముఖమంతా జిడ్డు పేరుకుపోయి యాక్నే లేదా ఎర్రబడడం వంటి లక్షణాలన్నీ కనిపిస్తాయి. దీంతో పాటు దురద, డ్రైగా మారడం, డార్క్ ప్యాచెస్ వంటివన్నీ కనిపిస్తాయి. దీంతో పాటు డబుల్ చిన్ కనిపిస్తుంది. దవడ కింద మరో భాగం వేలాడినట్లుగా ఉంటుంది. మెడ, అండర్ ఆర్మ్ భాగాల్లో నల్లగా మారతాయి. వీటితో పాటు స్పైడర్ వీన్స్ వంటి సమస్యలు వస్తాయి. ఇంతకుముందులా ఉన్నట్లు ముఖం, చర్మ భాగాలు ఉండవు. అన్నింటిలోనూ మార్పులు స్పష్టంగా కనిపిస్తాయి. వీటితో పాటు మిగతా లక్షణాలుబెల్లీ పెరిగిపోతుంది. జీర్ణ సమస్యలు ఎక్కువ అవుతాయి. ఎప్పటికీ నీరసంగా ఉంటారు.

# బీట్‌రూట్, దానిమ్మ రసం ఆరోగ్యానికి ఏది మంచిది?



నేటి కాలంలో అధిక రక్తపోటు లేదా హైపర్‌టెన్షన్ అనేది చాలా మందిని వేధిస్తున్న ఆరోగ్య సమస్య. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్‌లకు ప్రధాన కారణంగా మారుతోంది. ఆరోగ్యకరమైన బరువును పాటించడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతో పాటు కొన్ని ఆహారాలు, డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బీపీని కొంత వరకు నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఇటీవల కాలంలో రక్తపోటు నియంత్రణ కోసం దానిమ్మ రసం, బీట్‌రూట్ రసం అనే రెండు సహజ నివారణలు బాగా ప్రాచుర్యం పొందాయి. దానిమ్మ రసం: దానిమ్మ పండ్లలో పాలీఫెనాల్ యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ఆంథోసైనిన్లు, ఎల్లాగిటానిన్లు వంటి యాంటీఆక్సిడెంట్లు శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు రక్త నాళాల ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. దానిమ్మ రసం తాగడం వల్ల ధమనుల స్థితిస్థాపకత మెరుగుపడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది అథెరోస్క్లెరోసిస్ నుండి రక్షణ కల్పిస్తుంది. బీట్‌రూట్ రసం: బీట్‌రూట్‌లో సహజంగా నైట్రేట్లు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరం యొక్క మొత్తం రక్త ప్రసరణను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తాయి. నైట్రేట్లు రక్త నాళాలను విస్తరించడానికి సహాయపడతాయి, తద్వారా రక్త ప్రసరణ సులభం అవుతుంది. బీట్‌రూట్ బీటాలైన్‌లు వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది. అదనంగా ఒక కప్పు బీట్‌రూట్ రసం రోజువారీ అవసరాలలో 16 శాతం ఫోలేట్‌ను అందిస్తుంది. ఇది ఎర్ర రక్త కణాల నిర్మాణం, డిఎన్ఎ సంశ్లేషణకు చాలా అవసరం. ఏది బెస్ట్?: రెండు రకాలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని పరిశోధనలు చెబుతున్నప్పటికీ అధిక రక్తపోటును తగ్గించడంలో బీట్‌రూట్ రసం ఒక అడుగు ముందు ఉంది. బీట్‌రూట్‌లో ఉండే అధిక నైట్రేట్ కంటెంట్ కారణంగా ఇది రక్త నాళాలను విశ్రాంతి స్థితికి తీసుకువచ్చి, రక్త ప్రసరణను వేగవంతం చేస్తుంది. ఇది రక్తపోటు స్థాయిలను సమర్థవంతంగా, దీర్ఘకాలికంగా నియంత్రించడానికి సహాయపడుతుంది. అధిక బీపీ సమస్య ఉన్నవారు, తమ రక్త ప్రసరణను మెరుగుపరుచుకోవడానికి, బీపీని నియంత్రణలో ఉంచుకోవడానికి బీట్‌రూట్ రసాన్ని తమ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ఉత్తమమైన మార్గంగా నిపుణులు సూచిస్తున్నారు.

# రొమ్ము క్యాన్సర్ లక్షణాలను గుర్తించడం ఎలా..?



ప్రస్తుతం మహిళల్లో అత్యంత సాధారణంగా కనిపిస్తున్న క్యాన్సర్‌లలో రొమ్ము క్యాన్సర్ ముందు వరుసలో ఉంది. ముఖ్యంగా 40 ఏళ్లు పైబడిన మహిళల్లో ఈ వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.కానీ ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయమవుతుంది. అందుకే రొమ్ముల్లో వచ్చే మార్పులను స్వయంగా పరిశీలించడం, ఏవైనా అసాధారణ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యం.

ఇలా చేయడం వల్ల చాలా మంది మహిళలు ఈ వ్యాధి నుంచి కోలుకుంటున్నారు. రొమ్ము క్యాన్సర్‌కు ప్రధాన లక్షణాలలో ఒకటి రొమ్ములో గడ్డలు లేదా ఏదో భాగం గట్టిగా అనిపించడం. ఇది తరచూ నొప్పి లేకుండా ఉంటుంది, కానీ గుర్తించకపోతే క్రమంగా పెరిగి సమస్యగా మారుతుంది. అలాగే చంకల కింద గడ్డలు కనిపించడం కూడా ముఖ్యమైన సంకేతం. ఇవి లింఫ్ నోడ్స్‌లో క్యాన్సర్ వ్యాప్తి చెందినట్లు సూచిస్తాయి. ఇంకా రొమ్ము చర్మం రంగు మారడం లేదా మసకబారడం, ఆరెంజ్ తొక్కలా మారడం వంటివి కూడా గమనించాలి. ఈ మార్పులు సాధారణంగా కనిపించకపోయినా, వచ్చినప్పుడు తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి. చను మొన ప్రాంతంలో మార్పులు కూడా రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించినవే.

# పరోటా, పన్నీర్ తింటే ఆరోగ్యానికి ముప్పేనా...?



రుచికి ప్రాధాన్యం ఇస్తూ చాలామంది ఇష్టంగా తినే పరోటా ం పన్నీర్ కలయిక ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నట్లు వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా షుగర్, కొలెస్ట్రాల్, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు ఈ ఆహారాన్ని తరచూ తీసుకోవడం ప్రమాదకరమని సూచిస్తున్నారు. వైద్యుల వివరాల ప్రకారం, పరోట తయారీలో ఉపయోగించే మైదా, అధిక నూనె శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. గుండెపై భారం పడే అవకాశం ఉంది.

ఈ రెండూ కలిసి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగడంతో పాటు బరువు కూడా పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రత్యేకంగా పట్టణ ప్రాంతాల్లో ఫాస్ట్ ఫుడ్ అలవాట్లు పెరుగుతున్న నేపథ్యంలో యువతతో పాటు మధ్య వయస్సు వారిలో కూడా షుగర్, బీపీ, కొలెస్ట్రాల్ సమస్యలు ఎక్కువవుతున్నాయని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరోట ం పన్నీర్‌ను రోజూ లేదా తరచూ తీసుకోవడం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని హెచ్చరిస్తున్నారు.

ఆరోగ్యంగా ఉండాలంటే మైదా ఆధారిత ఆహారాల స్థానంలో గోధుమ చపాతీ, జొన్న లేదా రాగి రొట్టెలు తీసుకోవాలని, పన్నీర్‌ను కూడా లో-ఫ్యాట్ రూపంలో పరిమితంగా మాత్రమే వినియోగించాలని నిపుణులు సూచిస్తున్నారు.

## సమస్యలు వేధిస్తున్నాయా..

# వేపతో చక్కటి పరిష్కారం..!



మన దేశంలోని సాంప్రదాయక వైద్య విధానాల్లో వేపకు చాలా ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా వానాకాలంలో సంక్రమించే చర్మ సంబంధితమైన సమస్యల కు వేపకు మించిన పరిష్కారం లేదని నిపుణులు చెబుతున్నారు. వేప నూనె, వేప ఆకులు, వేప పసరు ఇలా ఎన్నో రకాలుగా వేపను సమస్యల పరిష్కారానికి వినియోగించవచ్చు. వేపలో నింబిడిన్, అజాడిరెక్టిన్, ఫ్లేవనాయిడ్స్ లాంటి బయోయాక్టివ్ రసాయనాలు ఉన్నాయి. వీటి కారణంగా ఫంగల్, బ్యాక్టీరియల్ వ్యాధులతోపాటు ఇన్‌ఫ్లమేషన్ నుంచి కూడా రక్షణ లభిస్తుంది. వానాకాలంలో గాల్లో తేమ ఎక్కువగా ఉంటుంది. ఫలిత ంగా చర్మ సంబంధిత సమస్యలు మొదలవుతాయి. వీటికి వేప చక్కని పరిష్కారం చూపుతుంది. వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు చెమట ఎక్కువగా ఉత్పత్తి అయ్యి చర్మ రంధ్రాలు మలినా లతో పూడుకుపోతాయి. అది చివరకు బ్లాక్ హెడ్స్, పింపుల్స్ వంటి సమస్యలకు దారి తీస్తుంది. వేపలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాల కారణంగా బ్యాక్టీరియా ఇబ్బంది తొలగి చర్మానికి స్వాంతన దొరుకుతుందని నిపుణులు చెబుతున్నారు. చర్మంపై తెల్లని పొట్టు రేగడాన్ని ఎగ్జిమా అంటారు. ఈ సమస్య ఉన్న వారిని దురద కూడా వేధిస్తుంది. వానా కాలంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది. వేపలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎగ్జిమా నుంచి ఉపశమనం కలిగిస్తాయని హెల్త్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. ఫైటో కాంపౌండ్స్, ఫ్లేవనాయిడ్స్, అజాడిరాడియోన్ కాంపౌండ్స్ ఎగ్జిమా తీవ్రం కాకుండా నిరోధిస్తాయని అంటున్నారు. సోరియాసిస్ ఉన్న వారిలో చర్మంపై పొలుసులతో కూడిన ఎర్రటి ప్యాచెస్ ఏర్పడతాయి. దురద కూడా పెరుగుతుంది. వానాకాలంలో గాల్లోని తేమ కారణంగా సమస్య మరింత తీవ్రమవుతుంది. అయితే వేప పసరు చర్మానికి రాసుకుంటే సోరియాసిస్ నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వేప నూనెలో గాయాలను త్వరగా మానేలా చేసే గుణం కూడా ఉందని తెలుపుతున్నారు. అదేవిధంగా వానాకాలంలో అథ్లెట్స్ ఫూట్, రింగ్ వార్మ్, కాండిడియాసిస్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లు కూడా ఎక్కువవుతాయి. అయితే వేపలోని యాంటీఫంగల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఈ సమస్యలకు సులువుగా చెక్ పెడతాయి. ఫంగస్ పెరుగుదలను అడ్డుకుని వ్యాధులను నిరోధిస్తాయి. కాబట్టి ఈ కాలంలో వచ్చే అనేక సమస్యలకు వేప మంచి పరిష్కారమని నిపుణులు సూచిస్తున్నారు.

# మఖానా.. మంచిదేనా?



'ఫూల్ మఖానా'ను చాలామంది హెల్దీ స్నాక్స్‌గా తీసుకుంటున్నారు. శరీరానికి కావాల్సిన ప్రొటీన్, ఫైబర్, యాంటి ఆక్సిడెంట్లను పొందుతున్నారు. ఆరోగ్యానికి భరోసానిచ్చే ఈ తామర విత్తనాలు.. కొందరికి మాత్రం హాని కలిగిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్నిరకాల అనారోగ్య సమస్యలతో బాధపడేవారు.. 'మఖానా'కు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.గర్భిణులు మఖానాను పరిమితంగానే తీసుకోవాలి. వీటిని ఎక్కువగా తీసుకుంటే.. శరీరంలో వేడి ఉత్పత్తి అవుతుంది. దాంతో అసౌకర్యం ఏర్పడుతుంది. కాబట్టి, వైద్యుడిని సంప్రదించిన తర్వాతే.. మఖానాను తినాలి. కిడ్నీ సమస్యలతో బాధపడేవారికీ.. మఖానా మంచిది కాదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. మూత్రపిండాల సమస్య ఉన్నప్పుడు.. శరీరంలో పొటాషియం స్థాయులు పెరుగుతాయి. దీర్ఘకాలంలో గుండె సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి, కిడ్నీరోగులు 'మఖానా' ముట్టకుంటేనే బెటర్! మఖానా తింటే కొందరిలో జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ఇందులో అధిక మొత్తంలో లభించే ఫైబర్.. కొన్నిసార్లు గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను సృష్టిస్తుంది. అల్సర్, గుండెల్లో మంట, ఇతర జీర్ణ సమస్యలుంటే.. మఖానాను పక్కన పెట్టేయాలి. కొందరిలో 'మఖానా' అలెర్జీలకు దారితీస్తుంది. చర్మంపై దద్దుర్లు, దురద, ఇతర ఇన్‌ఫెక్షన్లు కనిపిస్తాయి. మఖానా తిన్నప్పుడు ఏదైనా అలెర్జీ వచ్చినట్లయితే.. వీటికి దూరంగా ఉండాలి. తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. మఖానాలో కార్బోహైడ్రేట్లు అధిక మొత్తంలో లభిస్తాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయులను పెంచుతాయి.

# షుగర్ ఉన్నా.. ఈ నాలుగు ఫ్రూట్స్ తినొచ్చు!



సాధారణంగా పండ్లు తియ్యగా ఉంటాయి కాబట్టి, అందులో చక్కెర ఉంటుందని, డయాబెటిస్ ఉన్నవారు తినకూడదని అనుకుంటారు. అయితే కొన్ని పండ్లను మధుమేహులు కూడా నిరభ్యంతరంగా తీసుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతూనే, అవసరమైన పోషకాలను అందించే నాలుగు పండ్ల గురించి తెలుసుకుందాం.

ఆహారపు అలవాట్లపై సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలామంది మధుమేహ రోగులు పండ్లకు దూరంగా ఉంటారు. పండ్లలో సహజ సిద్ధమైన చక్కెర ఉంటుందనే భయంతో వాటిని తినడానికి సందేహిస్తారు. కానీ కొన్ని పండ్లు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (జీఐ) కలిగి ఉంటాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి. అటువంటి పండ్లను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన రీతిలో పోషకాలను పొందవచ్చు.

డయాబెటిస్ ఉన్నవారికి మేలు చేసే పండ్లు

యాపిల్స్: వీటిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను నెమ్మదించేలా చేస్తుంది, తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నిరోధిస్తుంది. యాపిల్స్ తినడం వల్ల కడుపు నిండిన భావన కలిగి, అనవసరమైన స్నాక్స్ తీసుకోవాలనే కోరిక తగ్గుతుంది.

నారింజ: విటమిన్ సి కి గొప్ప వనరు అయిన నారింజలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా సహాయపడతాయి.

బెర్రీ పండ్లు: స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు వంటి బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా, శరీరంలో ఇన్ ఫ్లమేషన్ ను తగ్గించడంలో కూడా దోహదపడతాయి.

కివి ఫ్రూట్స్: కివిలో విటమిన్ సి, విటమిన్ కె, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

అయితే, మధుమేహులు పండ్లను తీసుకునేటప్పుడు వాటి పరిమాణంపై శ్రద్ధ వహించాలి. ఏవైనా సందేహాలుంటే, మీ వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించడం మంచిది. వారు మీ ఆరోగ్య పరిస్థితికి తగిన సలహాలను అందిస్తారు.

# నేరేడు పండ్ల లాభాలు తెలిస్తే వదలరు..



వేసవికాలంలో లభించే పండ్లలో నేరేడు పండు ఒకటి. ఇందులో విటమిన్ సి, ఐరన్, పొటాషియం, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కావున వీటిని తింటే ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు అందుతాయి. ఆయుర్వేదం, ఆధునిక వైద్యం రెండింటిలోనూ దీన్ని ప్రయోజనకరంగా పరిగణిస్తారు. డయాబెటిస్ ఉన్నవారికి నేరేడు పండ్లు ఎంతో మేలు చేస్తాయి. దీనిలో ఉండే జామున్, జాముసీన్ వంటి రసాయనాలు రక్తంలోని చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే, ఇందులో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. నేరేడు పండ్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు శరీరాన్ని వైరస్, బ్యాక్టీరియా నుంచి రక్షిస్తాయి. అలాగే, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు రక్తపోటు, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువు తగ్గాలనుకునేవారు దీని తినొచ్చు. ఇందులో తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ ఉంటుంది. కావున దీన్ని తీసుకున్నప్పుడు కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇది జీవక్రియను వేగవంతం చేసి బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మ ఆరోగ్యానికి కూడా నేరేడు ఉపయోగపడుతుంది. ఇందులోని విటమిన్, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని యవ్వనంగా, ప్రకాశవంతంగా ఉంచుతాయి. ఇది కాలేయాన్ని శుభ్రపరచి ఫ్యాటీ లివర్ వంటి సమస్యల నుంచి రక్షిస్తుంది.



## నిశ్చితార్థం తర్వాత షాకింగ్ ట్విస్ట్.. ప్రియుడితో బ్రేకప్ అయ్యిందా?

టాలీవుడ్, కోలీవుడ్ సినీ వర్గాల్లో ప్రస్తుతం నటి సునయన వ్యక్తిగత జీవితం హాట్ టాపిక్‌గా మారింది. గత కొంతకాలంగా ప్రేమలో ఉన్నట్లు వార్తల్లో నిలిచిన ఈ హీరోయిన్, ఇప్పుడు తన ప్రియుడితో విడిపోయిందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన రాకపోయినా, ఆమె సోషల్ మీడియా ఖాతాల్లో జరిగిన మార్పులు ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చుతున్నాయి. ఇటీవల విడుదలైన కుబేర చిత్రంలో కీలక పాత్ర పోషించి మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన సునయన, గత ఏడాది నుంచి దుబాయ్‌కు చెందిన ఓ వ్యాపారవేత్తతో ప్రేమలో ఉన్నట్లు ప్రచారం జరిగింది. సినీ వర్గాల్లో కూడా వీరి సంబంధంపై చర్చలు జరిగాయి. అంతేకాకుండా కొద్ది నెలల క్రితం ఆమె సోషల్ మీడియాలో పరోక్షంగా తన నిశ్చితార్థాన్ని ప్రకటించినట్లు భావించారు. అప్పుడు సునయన తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక వ్యక్తి చేయి పట్టుకున్న ఫోటోను షేర్ చేస్తూ, త్వరలోనే తన జీవిత భాగస్వామిని పరిచయం చేస్తానంటూ సంకేతాలు ఇచ్చింది. ఆ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో పెళ్లి వార్త కూడా వినిపిస్తుందని చాలామంది భావించారు. అయితే తాజాగా పరిస్థితి పూర్తిగా మారిపోయినట్లు కనిపిస్తోంది. సునయన తన సోషల్ మీడియా ఖాతాల నుంచి నిశ్చితార్థానికి సంబంధించిన ఫోటోలు, ప్రియుడితో ఉన్న పోస్టులు, సంబంధాన్ని సూచించే పలు చిత్రాలను తొలగించినట్లు నెటిజన్లు గుర్తించారు. దీంతో వీరిద్దరి మధ్య విభేదాలు తలెత్తాయా? లేక నిజంగానే బ్రేకప్ జరిగిందా? అనే ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. సోషల్ మీడియాలో సెలబ్రిటీలు తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పోస్టులను తొలగించడం తరచుగా చర్చనీయాంశంగా మారుతుంది. ఈ నేపథ్యంలో సునయన కూడా తన సంబంధానికి సంబంధించిన ఫోటోలను డిలీట్ చేయడంతో, పెళ్లికి ముందే ఈ ప్రేమకథకు ముగింపు పడిందని కొందరు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు మాత్రం అధికారిక ప్రకటన వచ్చే వరకు ఎలాంటి నిర్ణయానికి రావడం సరైంది కాదని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటివరకు ఈ ప్రచారంపై సునయన స్పందించలేదు. ఆమె మౌనం పాటించడంతోనే ఈ వార్తలు మరింత వేగంగా వ్యాపిస్తున్నాయి. అభిమానులు కూడా అసలు విషయంపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. కన్నడ చిత్రంతో సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆమె, తెలుగులో పలు చిత్రాల ద్వారా ప్రేక్షకులకు దగ్గరయ్యారు. 'కుమార్ వర్సెస్ కుమారి' సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైన సునయన, ఆ తర్వాత '10వ్ర జశ్రీఖంం', 'మిస్సింగ్', 'వేటాడు వెంటాడు', 'ఎంతవరకు ఈ ప్రేమ' , రాజ రాజ చోర, లత్తి వంటి చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.



## తెరపైకి మరో స్టార్ కిడ్.. రాజ్‌కుమార్ హిరాణీ కొడుకు 'ప్రీతమ్ అండ్ పెడ్రో' ట్రైలర్ రిలీజ్!

ఇటీవలే 'జాలీ ఎల్ఎల్‌బీ 3'తో ప్రేక్షకులను అలరించిన బాలీవుడ్ ప్రముఖ నటుడు అర్షద్ వార్సి, ఇప్పుడు సరికొత్త సైబర్ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ప్రీతమ్ అండ్ పెడ్రో' వెబ్ సిరీస్ అధికారిక ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ ట్రైలర్‌లో డిజిటల్ ప్రపంచంలో జరిగే సైబర్ క్రైమ్, కిడ్నాప్ కేసు చుట్టూ తిరుగుతూ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. ఒక పోలీస్ ఆఫీసర్, ఒక హ్యాకర్ మధ్య కుదిరిన వింతైన భాగస్వామ్యం, వారిద్దరూ కలిసి చేసే ప్రమాదకరమైన సైబర్ ఛేజింగ్, దీనికి తోడు కామెడీ, సస్పెన్స్, మిస్టరీ కలబోతగా ఈ సిరీస్ రూపొందింది. ఈ సిరీస్‌లో అర్షద్ వార్సి ఒక క్రైమ్ బ్రాంచ్ పోలీస్ ఆఫీసర్ 'పెడ్రో' పాత్రను పోషించారు. పనిష్మెంట్ ట్రాన్స్‌ఫర్‌పై సైబర్ సెల్‌కు వచ్చిన ఆయన, అక్కడ ఒక మినిస్టర్ కొడుకును రక్షించే క్రమంలో 'ప్రీతమ్' అనే యంగ్ హ్యాకర్‌తో కలిసి పనిచేయాల్సి వస్తుంది. ఈ ప్రీతమ్ పాత్రలో ప్రముఖ స్టార్ దర్శకుడు రాజ్‌కుమార్ హిరాణీ కుమారుడు 'వీర్ హిరాణీ' నటుడిగా బాలీవుడ్‌కు పరిచయమవుతున్నారు. గతంలో 'మున్నాభాయ్ వీదీదీూ' క్లైమాక్స్‌లో సర్ప్యాట్ కొడుకుగా కాసేపు మెరిసిన వీర్, ఇప్పుడు పూర్తిస్థాయి హీరోగా ఎంట్రీ ఇస్తుండటం విశేషం. కాగా, ఈ ఇద్దరినీ ముప్పతిప్పలు పెట్టే ప్రమాదకరమైన సైబర్ క్రిమినల్ పాత్రలో నటుడు విక్రాంత్ మాస్సే కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. దర్శకుడు అవినాష్ అరుణ్ తెరకెక్కించిన ఈ సిరీస్‌ను రాజ్‌కుమార్ హిరాణీ క్రియేటర్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తూ ఓటీటీ ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారు.



## 'భ్రమయుగం' దర్శకుడితో పృథ్వీరాజ్ కొత్త చిత్రం.. నిర్మాతగా కరణ్ జోహార్!

ప్రముఖ బాలీవుడ్ నిర్మాత, దర్శకుడు కరణ్ జోహార్ మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. ఆయనకు చెందిన ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ 'ధర్మ ప్రొడక్షన్స్' నిర్మిస్తున్న మొదటి మలయాళ చిత్రాన్ని మంగళవారం అధికారికంగా ప్రకటించారు. రాహుల్ సదాశివన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రానికి 'ఒడియన్: ది ఏజ్ ఆఫ్ ఇల్యూజన్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమాలో మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, సీనియర్ నటి మంజు వారియర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కేరళ జానపద కథల్లోని ఒక రూపాన్ని మార్చే శక్తులున్న వ్యక్తి, ఒక శక్తివంతమైన మాతృస్వామ్య కుటుంబంపై పగ తీర్చుకునే నేపథ్యంలో, నిజానికి భ్రమకు మధ్య జరిగే పోరాటంగా ఈ చిత్రం రూపొందనుంది. ధర్మ ప్రొడక్షన్స్ మరియు పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను మలయాళంతో పాటు హిందీ, తెలుగు, కన్నడ, తమిళ భాషల్లో పాన్-ఇండియా లెవెల్లో భారీగా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటిస్తూ సోషల్ మీడియాలో పోస్టర్‌ను పంచుకున్న కరణ్ జోహార్, మలయాళ సినిమా రంగంలోకి అడుగుపెట్టడం గర్వంగా ఉందన్నారు. పృథ్వీరాజ్‌తో కలిసి మరిన్ని ప్రాజెక్ట్స్ చేయబోతున్నామని, దర్శకుడు రాహుల్ సదాశివన్ జానపద కథలను వెన్నులో వణుకు పుట్టించేలా తెరకెక్కించడంలో దిట్ట అని కొనియాడారు. 'భూతకాలం', 'భ్రమయుగం', 'డైస్ ఇరై' వంటి మైండ్ బెండింగ్ హారర్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న రాహుల్ సదాశివన్‌కు ఇది కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన చిత్రమని చెప్పవచ్చు.

## 'కల్కి 2' లో ఆలియా భట్.. సైలెంట్‌గా షూటింగ్ కూడా పూర్తి చేసిన బాలీవుడ్ బ్యూటీ?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన సైన్స్ ఫిక్షన్ వండర్ 'కల్కి 2898 ఏడి' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. పురాణాల నేపథ్యంతో తెరకెక్కిన ఈ విజువల్ వండర్‌కు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి దిగ్గజాల నటన ఈ సినిమాను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లింది. ప్రస్తుతం ఈ భారీ బ్లాక్‌బస్టర్ సీక్వెల్ 'కల్కి-2' కూడా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ క్రమంలోనే 'కల్కి' ఫ్రాంచైజీ నుంచి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ సీక్వెల్‌లో బాలీవుడ్ స్టార్ బ్యూటీ ఆలియా భట్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. గతంలో మొదటి భాగంలో నటించిన దీపికా పదుకొనె కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఆలియా భట్ దీపికా పోషించిన 'సుమతి' పాత్రను చేయడం లేదని తెలుస్తుంది. ఈ సినిమాలో వచ్చే ఒక పవర్‌ఫుల్ స్పెషల్ రోల్‌లో ఆమె కనిపించనున్నట్లు సమాచారం. మరింత షాకింగ్ విషయమేమిటంటే.. ఆలియా భట్ ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన కొంతమేర షూటింగ్‌ను కూడా సైలెంట్‌గా పూర్తి చేసిందని టాక్. 'ఆర్ఆర్ఆర్' చిత్రంతో ఇప్పటికే తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన ఆలియా.. ఇప్పుడు ఈ క్రేజీ సైన్స్ ఫిక్షన్ సీక్వెల్‌లో భాగం కావడం సినిమాపై అంచనాలను మరింత పెంచేస్తోంది. ఈ అలియా ఎంట్రీపై త్వరలోనే వైజయంతీ మూవీస్ టీమ్ నుండి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavani1@gmail.com